

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




హైదరాబాద్ | మంగళవారం 13-4-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 208 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## కరోనా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 12:కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలకు సలహాలు, సూచనలు అందించేందుకు ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు చేశారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కరోనా కేసుల తీవ్రత దృష్ట్యా, ప్రజలకు సాయం అందించేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.

ప్రజల నుంచి నిరంతరం ఫోన్ కాల్స్, సందేశాలు వస్తున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

కరోనా సంబంధిత సహాయం, సూచనలకు ఎవరైనా ఫోన్ నెంబర్లు 040-23599999 / 8985699999 (హైదరాబాద్), 08462- 250666 (నిజామాబాద్ కార్యాలయం)లో సంప్రదించవచ్చని సూచించారు. తన బృందం 24 గంటలు సేవలందించేందుకు సిద్ధంగా ఉంటుందని కవిత పేర్కొన్నారు.

# త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు : మంత్రి కేటీఆర్



వరంగల్, ఏప్రిల్ 12: : రాష్ట్ర ప్రజలకు త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ నగర పర్యటన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు.

ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా కేసీఆర్ తమ నాయకుడు అని భారీగా ప్రజలు తరలివచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వరంగల్ ప్రజల ఆశీర్వాదం సీఎం కేసీఆర్‌కు ఉండాలన్నారు. వరంగల్ పట్టణ అభివృద్ధి కోసం సంవత్సరానికి రూ. 300 కోట్లు బడ్జెట్లో కేటాయించారు. ఒక్క మంచినీటి కోసం రూ. 1,580 కోట్లు ఖర్చు పెట్టుకున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాంపూర్ వద్ద మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును ప్రారంభించుకున్నామని తెలిపారు. రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తామన్నారు.

వరంగల్ నగరాన్ని అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టారని, చిత్తశుద్ధితో ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నిక ఏదైనా కేసీఆరే మా నాయకుడు అని ఇప్పటి వరకు ఎలా తీర్పు ఇచ్చారో.. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆ రకమైన తీర్పును ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కరోనా సంక్షోభం వల్ల రాష్ట్ర ఆదాయం కూడా తగ్గిందన్నారు. కానీ సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా.. అమలు చేస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఆసరా పెన్షన్లతో పేదల ముఖాల్లో సంతోషం

తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పెన్షన్ల విషయానికి వస్తే.. టీడీపీ హయాంలో రూ. 75 అయితే, కాంగ్రెస్ హయాంలో రూ. 200 ఇచ్చారు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 2016 ఇస్తున్నాము అని తెలిపారు. ఆసరా పెన్షన్లతో పేదల ముఖాల్లో చిరునవ్వును, సంతోషాన్ని చూస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి. వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500 ఇస్తే.. ఇప్పుడు రూ. 3016 ఇస్తున్నామన్నారు. ఒకనాడు ఇంట్లో ఎంత మంది ఉన్నా.. 20 కిలోల బియ్యం మాత్రమే ఇచ్చేవారు. కానీ తమ ప్రభుత్వం పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం ఇస్తున్నాం. ఇది పేదల ప్రభుత్వం. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

తగ్గిన మాతా, శిశు మరణాలు

గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేస్తూ ఆడపిల్లలు పుడితే రూ. 13 వేలు, మగబిడ్డ పుడితే రూ. 12 వేలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో సర్కారు ఆస్పత్రుల్లో నాణ్యమైన సేవలు అందుతున్నాయి. మాతా, శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు సన్న బియ్యంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. వెయ్యికి చేరువలో గురుకుల పాఠశాలలు నెలకొల్పి 4 లక్షల 50 వేల మంది నాణ్యమైన విద్యను అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్కో విద్యార్థి, విద్యార్థిని మీద సంవత్సరానికి రూ. లక్షా 20 వేలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని గుర్తు చేశారు.

కరెంట్ కష్టాలను అధిగమించాం. ఎండాకాలం వచ్చిందంటే ఆరు నుంచి ఏడు గంటలు పవర్ కట్ ఉంటుండే. కేసీఆర్ సీఎం అయ్యాక ఒక్క సెకను కూడా కరెంట్ పోవట్లేదు అని స్పష్టం చేశారు.

తెలంగాణకు బీజేపీ మొండి చెయ్యి

వరంగల్ అభివృద్ధికి బీజేపీ చేసిందేమీ లేదన్నారు. నల్లధనం తీసుకొచ్చి పేదల ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేస్తామన్న ప్రధాని మోదీ మాట ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పుడు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. కానీ ఇవ్వలేదు. తెలంగాణకు బీజేపీ మొండి చెయ్యి చూపిస్తుందన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు రూ. 440 ఉంటే ఇవాళ సిలిండర్ ధర రూ. 1000కి వచ్చిందన్నారు. ఇవి మంచి రోజులు కాదు.. చచ్చే రోజులు అని కేటీఆర్ విమర్శించారు. మోదీ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో కూరగాయల ధరలు కూడా పెరిగాయన్నారు. రైతులకు ఎరువుల ధరలు కూడా పెంచారు. కేంద్రానికి గత ఆరేండ్లలో రూ. 2 లక్షల 73 వేల కోట్లు పన్నుల రూపంలో చెల్లించాం. మనకు కేంద్రం ఇచ్చింది రూ. లక్షా 40 వేల కోట్లు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి మృతికి సీఎం సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 12:భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి మరణం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాచలం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కుంజా బొజ్జి గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.

కుంజా కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వరరామచంద్రపురం మండలం అడవి వెంకన్నగూడెం గ్రామానికి చెందిన కుంజా బొజ్జి, ఉమ్మడి రాష్ట్రంలో 1985, 89, 1994లో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు.

మచ్చలేని రాజకీయ నేతగా అత్యంత సాధారణ జీవితం గడుపుతూ గిరిజనుల మనసుల్లో బొజ్జి చిరస్థాయిగా నిలిచిపోయారు.

## ఓటమి భయంతో దీదీలో అలజడి : మోదీ

కోల్‌కతా, ఏప్రిల్ 12:: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు దశల పోలింగ్ ముగిసిన తర్వాత సీఎం, తృణమూల్‌కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీలో అలజడి నెలకొందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీదీలో ఓటమి భయం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని బరాసత్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మోదీ మాట్లాడుతూ మే 2న ఎన్నికల ఫలితాల రోజు ఆమెకు ఇప్పుడే వచ్చినట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.

దీదీ ఆమె పార్టీ పరిస్థితి వినాశకాలే విపరీతబుద్ధి అన్న చందంగా ఉందని వ్యాఖ్యానించారు. బీజేపీకి భారీగా ఓట్లు పడుతున్నాయని గ్రహించిన మమతా బెనర్జీ బెంగాల్‌లో భారీ పోలింగ్ జరగకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. విధ్వంసం సృష్టిస్తున్న తృణమూల్ గూండాలపై చర్యలు చేపట్టడం లేదని అన్నారు. అంతకుముందు ప్రధాని పుర్బ వర్ధమాన్ జిల్లాలోని తలిత్ సాయి సెంటర్‌లో, నదియా జిల్లాలోని కళ్యాణి యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగించారు.

## తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం : మంత్రి హరీష్ రావు



సిద్దిపేట, ఏప్రిల్ 12: : తెలంగాణ పోలీసులు శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆర్థిక మంత్రి హరీష్ రావు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతున్నారని చెప్పారు. సిద్దిపేట అర్బన్ పరిధిలో నూతనంగా నిర్మించిన త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌ను కమిషనర్ జోయల్ డేవిస్‌తో కలిసి మంత్రి హరీష్ రావు ప్రారంభించారు.

తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం : మంత్రి హరీష్ రావు

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణం చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నది. పెరిగిన అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌ను నిర్మించామని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసుల్లో భాగమే.. పోలీసులు ప్రజల్లో భాగమే అన్న రీతిలో గుణాత్మకమైన మార్పు తెచ్చి ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తున్నామని తెలిపారు.

జిల్లా ఏర్పాటు, పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు కావడం, మల్లన్నసాగర్, రంగనాయక్ సాగర్ నిర్వాసితులు ఇక్కడ స్థిరపడటం, పరిశ్రమలు ఏర్పాటుతో పట్టణం వేగంగా అభివృద్ధి సాధిస్తున్నది అని పేర్కొన్నారు. త్రీ టౌన్ పోలీసు స్టేషన్ ముఖ్యమైనది. కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, సిద్దిపేట ఇండస్ట్రీయల్ ఎస్టేట్, జిల్లా కోర్టు భవనాలు, ఇవన్నీ ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయన్నారు. కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మానకొండూర్ పోలీస్ స్టేషన్ 80 కి.మీ. వరకు రాజీవ్ రహదరిపై మరో పోలీస్ స్టేషన్ లేదని సిద్దిపేట 3వ టౌన్ రాజీవ్ రహదారిపైనే ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాలు పెద్ద ఎత్తున రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేశామని తెలిపారు. అద్భుతమైన ఫలితాలను సీసీ కెమెరాలు అందిస్తున్నాయని స్పష్టం చేశారు. సఖి సెంటర్, ఉమెన్స్ పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ భరోసా కేంద్రం, చైల్డ్ కోర్టు ఇవన్నీ ఒకే కాంప్లెక్స్ లో త్వరలోనే ఏర్పాటు చేస్తామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## నూతన ఆవిష్కర్తలను ప్రోత్సాహిస్తాం : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 12: : నూతన ఆవిష్కర్తలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తక్కువ ఖర్చుతో సిమెంట్ పైపుల్లో ఇండ్లను నిర్మిస్తున్న యువతి పేరాల మానస రెడ్డిని ఎమ్మెల్సీ కవిత అభినందించారు.

హైదరాబాద్‌లో సోమవారం ఎమ్మెల్సీ కవితను కలిసిన మానస నూతన విధానంలో ఇండ్లను నిర్మిస్తున్న తీరును ఆమెకు వివరించారు.

మానస రెడ్డి భవిష్యత్తులో మరిన్ని నూతన ఆవిష్కరణలతో రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు.

### సిమెంటు పైపుల్లో మైక్రో ఇళ్లు..

కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామానికి చెందిన పేరాల మానస రెడ్డి తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసింది.

సివిల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ చదివింది. వివిధ దేశాల్లో అక్కడి వాతావరణానికి అనుగుణంగా తక్కువ ఖర్చుతో ఇండ్లను నిర్మిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది.

ఆ అనుభవంతో మన ప్రాంతంలోనూ తక్కువ ఖర్చుతో ఇంటి డైజన్లను రూపొందించింది. రెండు వేల మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన కాంక్రీట్ పైపు (తూము)లో 120 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఓపాడ్స్ లేదా మైక్రో ఇళ్లుగా పిలిచే ఇల్లును నిర్మించి ఔరా అనిపిస్తోంది.

ఇండియాలోనే తొలిసారి నిర్మించే ఈ ఓపాడ్ ఇల్లు 40 నుంచి 120 చదరపు అడుగుల విస్తీర్ణంలో 15 రోజుల్లో నిర్మించేందుకు వీలుంటుంది.

### చరిత్రలో నేటినిజం





-రాధశ్రీ

(ఏప్రిల్ 13 "ప్లవ" ఉగాది....)

సెల్: 9494481210

## జీరో బ్యాలెన్స్ ఖాతాల నుంచి.. ఎస్‌బీఐ రూ.300 కోట్లు వసూలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:: జీరో బ్యాలెన్స్ ఖాతాల నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) గత ఐదేండ్లలో రూ.300 కోట్లకుపైగా వసూలు చేసింది. ఐఐటీ బాంబే జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఎస్‌బీఐతోపాటు పలు బ్యాంకులు ఖాతాలో డబ్బులు లేకపోయినా నిర్ణయించిన మేరకు కనీస నగదు లేకపోయినా ఖాతాదారుల నుంచి ఛార్జీలు వసూలు చేన్నాయి. ఈ నేపథ్యంలో సుమారు 12 కోట్ల బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (బీఎస్‌బీడీ) ఖాతాలు కలిగిన ఎస్‌బీఐ 2015-20 వరకు సర్వీస్ ఛార్జీల రూపంలో రూ.300 కోట్లకుపైగా వసూలు చేసింది. 2018-19లో రూ.72 కోట్లు వసూలు చేయగా 2019-20లో గరిష్ఠంగా రూ.158 కోట్లు కలెక్ట్ చేసింది. దేశంలో రెండో పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కూడా 2015-20 వరకు 3.9 కోట్ల జీరో బ్యాలెన్స్ బీఎస్‌బీడీ ఖాతాల నుంచి రూ.9.9 కోట్లు చార్జీల కింద వసూలు చేసింది.

మరోవైపు ఆర్‌బీఐ నిబంధనలను ఎస్‌బీఐ క్రమబద్ధంగా ఉల్లంఘించిందని ఐఐటీ బాంబే ప్రొఫెసర్ ఆశిష్ దాస్ చేపట్టిన ఈ అధ్యయనం ఆరోపించింది. బీఎస్‌బీడీఏ ఖాతాలకు సంబంధించి నాలుగు దాటిన ప్రతి డెబిట్ లావాదేవీకి రూ. 17.70 చొప్పున వసూలు చేయాలని ఎస్‌బీఐ తీసుకున్న నిర్ణయం సహేతుకం కాదని పేర్కొంది. బీఎస్‌బీడీ ఖాతాలపై ఛార్జీలు వసూలు చేయడంపై 2013 సెప్టెంబర్‌లో ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం పేదలకు చెందిన బీఎస్‌బీడీ ఖాతాలకు నెలలో నాలుగు కంటే ఎక్కువ విత్ డ్రాలకు సంబంధిత బ్యాంకులు తమ అభీష్టం మేరకు అనుమతించవచ్చు.

అయితే ఎస్‌బీఐతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ఆర్బీఐ జారీ చేసిన ఈ నిబంధనను పక్కనపెట్టాయి. నాలుగు దాటిన ప్రతి డెబిట్ లావాదేవీపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలకు కూడా దీనిని వర్తింపజేస్తున్నాయని ఐఐటీ బాంబే నిర్వహించిన పరిశీలనలో తేలింది.

## టీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 12:: టీఆర్ఎస్ పాలనలో భూపాలపల్లి మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్, సీపీఐ నాయకుడు సజ్జనపు స్వామి తన అనుచరులతో కలిసి సోమవారం స్థానికంగా ఎమ్మెలే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి.. సజ్జనపు స్వామికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమగ్రాభివృద్ధి టీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు.

మరో రెండు నెలల్లో 57 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే 50వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## కోవిడ్ టీకా ప్రతి ఒక్కరికి ఇవ్వాలి: రాహుల్ గాంధీ

హైదరాబాద్, ఏప్రిల్ 12: కరోనా వైరస్ టీకాలను దేశ ప్రజలందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇవాళ ఆయన తన ట్విట్టర్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. కరోనా టీకా దేశానికి అవసరం అని, సురక్షితమైన జీవనం ప్రతి ఒక్కరి హక్కు అని, ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ కోసం తమ గొంతు వినిపించాలని తన ట్వీట్‌లో రాహుల్ కోరారు. స్పీక్ అప్ ఫర్ వ్యాక్సిన్స్ ఫర్ ఆల్ అన్న హ్యాష్ ట్యాగ్‌తో కూడా ఆయన ఆన్‌లైన్ ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి టీకా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ తన వీడియోలో కోరారు. ఇవాళ దేశవ్యాప్తంగా 1.68 లక్షల కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. టీకా తీసుకున్న వారి సంఖ్య ఇప్పటికే పది కోట్లు దాటింది.

## 'టీకా' తోనే కోవిడ్ ను జయించవచ్చును
### -డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



హైదరాబాద్, ఏప్రిల్ 12:అనవసరమయిన అపోహలతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, కరోనా బారి నుండి రక్షించుకోవడానికి సకాలంలో టీకా తీసుకోవడం మాత్రమే సురక్షితం అని రాష్ట్ర బిసి కమిషన్ పూర్వ సభ్యులు,తెరాస పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలతో ఎక్కడ వీలైతే అక్కడ పరీక్షలు నిర్వహించుకోవాలని, టీకా మందు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సోమవారం నాడు ఉదయం డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు నిమ్స్ హాస్పిటల్ లో కోవిషీల్డ్ టీకా ×'రెండో డోస్'× ను వేసుకున్నారు. కోవాక్సిన్,కోవిషీల్డ్ టీకా ఏదైనా ఒకటే అని, అనవసరంగా వస్తున్న పుకార్లను, అనుమానాలను నమ్మవద్దని తెలిపారు.

తాను రెండు డోస్ లు తీసుకోవడం జరిగిందని, తనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, ఇతర సిబ్బంది సంయనంతో చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ప్రజలందరూ తమను తాము రక్షించుకోవడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాస్క్ మరియు సానిటైజర్ వాడాలని వకుళాభరణం తెలిపారు

# ఉగాది వేడుకకు ముస్తాబైన దేవాలయాలు..

హైదరాబాద్, ఏప్రిల్ 12:ుస్తాబయ్యాయి. సాంప్రదాయసిద్దంగా ఉగాది వేడుకలను దేవాలయాలలో నిర్వహించుకోవడం అనాధిగా కొనసాగుతున్న ఆచారం. ఉగాది పర్వదినం రోజున దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, విశేష అర్చనల కార్యక్రమాలతోపాటు ప్రధానంగా భవిష్యత్తు వాణిని తెలుసుకునే పంచాంగ శ్రవణం అనే కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం తెలుగువారి సాంప్రదాయంగా వస్తోంది. అయితే కరోనా విజృంబిస్తుండడంతో మంగళవారం జరుపుకునే ఉగాది పండుగ రోజున కొవిడ్ నిబంధనాలు పాటిస్తూ దేవాలయంలో స్వామి వారి దర్శనం చేసుకొవాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. శ్రీ ప్లవనామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉగాది వేడుకలను నిర్వహించడానికి సికింద్రాబాద్‌లోని దేవాలయాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యంగా సికింద్రాబాద్‌లో ప్రఖ్యాతిగాంచిన గణపతి దేవాలయంలో ప్రతియేటా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. శ్రీ ప్లవనామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలను విఘ్నేశ్వరుడికి నిర్వహిస్తున్నారు. అదే విధంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీమహంకాళి దేవాలయం, ఎస్పీ రోడ్‌లోని శ్రీ వీరహనుమాన్, ప్రకాశ్‌నగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి, మారేడుపల్లిలోని శ్రీ సుబ్రమణ?శ్వరస్వామి, సితాఫల్‌మండిలోని రామలయం తదితర ప్రాంతంలో ఉన్న దేవాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు ఉగాది నుండి మొదలుకొని శ్రీరామనవమి వరకు కొనసాగుతాయి. ఉగాది రోజున పెద్దఎత్తున్న భక్తులు తరలిరానున్న దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గత వారం రోజుల నుండి సెకండ్ వేవ్ కరోనా విజృంబిస్తుండడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఆలయానికి వచ్చే భక్తులు తప్పనసరి మాస్కులు ధరించాలని ఆదేశాలు జారీ చేశారు. బౌతిక దూరం పాటిస్తూ స్వామి దర్శనం చేసుకొవాలన్నారు. ఉగాది రోజున సెలవు దినం కాబట్టి అందరు ఇంటిపట్టునే ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రోజురోజుకు కేసులు పేరుగుతున్న దృష్ట్యా మరింత జాగ్రత్త ఉండాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఆలయాలకు వెళ్లే భక్తులు అధిక జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు.

# వినియోగదారులకు విద్యుత్ షాక్?

హైదరాబాద్, ఏప్రిల్ 12:హైదరాబాద్, : రాష్ట్రంలో కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయి. అదనపు లోడ్ పేరుతో గత మూడు నెలలుగా డెవలప్‌మెంట్ చార్జీల పేరిట విద్యుత్ శాఖ అదనంగా విద్యుత్ చార్జీలను వడ్డిస్తోం ది. దీంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఇంట్లో విద్యుత్ ఉపకరణాలు వినియో గించే శక్తి మొత్తాన్ని ఎనర్జీలోడ్ అంటారు. వాడే ఉపకర ణాలు పెరిగితే లోడ్ పెరుగుతుంది. ఒక కిలోవాట్‌కు కనెక్షన్ తీసుకుని.. రెండు కిలోవాట్ల విద్యుత్‌ను వినియోగదారుడు వినియోగిస్తే.. అదనపు కిలోవా ట్‌కు డెవలప్‌మెంట్ చార్జీల పేరిట రూ. 2,836 వసూ లు చేస్తారు. ఏసీకి వెయ్యి నుంచి 3 వేల వాట్లు, కంప్యూ టర్ 100 -250 , వాటర్ హీటర్ 550-1500, మిక్సీ 150-750, ఫ్రిజ్ 60-250, బల్బులు 5-60 , సీలింగ్ ఫ్యానుకు 50-150 వాట్ల విద్యుత్ ఖర్చు అవుతుంది.

వాడే ఉప కరణాలు పెరిగితే లోడ్ పెరుగుతుంది. ఒక కిలోవాట్‌కు కనెక్షన్ తీసుకుని రెండు కిలోవాట్లు వినియోగిస్తే అదదనపు కిలోవాట్‌కు డెవలప్‌మెంట్ చార్జీల పేరిట రూ. 2,836 వసూలు చేస్తారు. సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ. 400 కలిపి మొత్తం రూ. 3,236 చెల్లించాల్సి ఉంటుంది . ఈ విషయంపై కొన్ని చోట్ల కిరా యిదారు లకు, ఇంటి యజమానులకు మధ్య వివాదా లు తలెత్తుతున్నాయి. అద్దెకున్న వారే చెల్లించాలని యజమానులు చెబుతుండగా.. బిల్లు వరకు తాము చెల్లిస్తామని డెవలప్‌మెంట్ చార్జీలతో తమకుక సంబంధం లేదని అద్దె దారులు వాదిస్తున్నారు.

ఇదిలా ఉండగా ఈ అదనపు వడ్డన కిరాణషాపు నడుపించుకునే చిరు వ్యాపారులకు గుదిబండగానే మారుతోంది. నెలకు సగటున రూ. 400 నుంచి రూ. 500 వరకు చిరు వ్యాపారులు విద్యుత్ బిల్లులు చెల్లిస్తుంటారు. కొందరి వ్యాపారులకు గతంలో వచ్చిన విద్యుత్ బిల్లుల కంటే అదనంగా డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో రూ. 2,832తో కలిపి మొత్తం రూ. 3,200 పై చిలకు చెల్లించాలని విద్యుత్ బిల్లు వచ్చింది. ఇంత బిల్లు ఎలా చెల్లించాలంటూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

విద్యుత్ శాఖ ఏం చెబుతోంది..?

సాధారణంగా విద్యుత్ మీటర్ తీసుకునెటప్పు డు లోడ్‌ను బట్టి కనెక్షన్ ఇస్తారు. ఎవరైనా వినియోగ దారులు కనెక్షన్ తీసుకున్నప్పటికి కంటే ఎక్కువ విద్యు త్ వాడుతున్నట్లయితే మీటర్ రీడింగ్‌లో ఉండే రికార్డె డ్ మ్యాగ్జిమం డిమాండ్ (ఆర్ఎండీ) ద్వారా ఈ విష యం బయపడుతోంది. దీన్ని బట్టి డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేస్తారు. ' వినియోగదారు కనెక్షన్ పొం దే సమయంలో వాడుతున్న ఉపకరణాల సామా ర్థ్యా న్ని బట్టి లేదా వినియోగదారు కోరుకున్న లోడ్‌తో స్వీస్ మంజూరు చేస్తారు. దీన్నే ఒప్పంద లోడ్ అంటారు.

ఆపై ఉపకరణాల సంఖ్య పెరగడం వల్ల తగిన డవలప్‌మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి ఈ లోడ్‌ను పెంచుకోవాల్సి ఉంది. గత నవంబర్, డిసెంబర్ నెలల్లో అదనపు లోడ్ వినియోగిస్తున్న కొందరు వినియోగదారులను గుర్తించాం. వారికి ఫిబ్ర వరి, మార్చి నెలల బిల్లుల్లో చార్జీలు విధించాం' అని ఓ డిస్కం ఉన్నతాధికారి వివరించారు. 'విద్యుత్ విని యోగం పెరిగినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడు పెరుగు తుంది. దాని స్థాయి పెంచకపోతే లోవోల్టేజీ సమస్య తలెత్తుతుంది. లోడ్ ఎంత ఉందో తెలిస్తేనే మౌలిక సదుపాయాలను మెరుగుపరచగలు గుతామం' అని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు.

# బండపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## -జడ్పీటిసి నాగం కుమార్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలం బండపల్లి గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ అన్నారు, మండలంలోని బండపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద జిల్లా పరిషత్ నిధులు రూపాయలు లక్షా 50 వేల తో బోరు మోటారు ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి జడ్పీటిసికి రూపాయలు ఐదు లక్షలు మంజూరు కావడం జరిగిందని ఇందులో భాగంగా లక్ష యాభై వేల రూపాయలతో బండపల్లి లో బోరు మోటర్ వేయడం జరుగుతుందన్నారు, తన నిధుల ద్వారా వచ్చిన ప్రతి పైసాను అన్ని గ్రామాలకు కేటాయిస్తామన్నారు, బండపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు, ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద బోరు మోటర్ ఏర్పాటుకు కృషి చేసిన జడ్పీటిసి కుమార్ ను అంబేద్కర్ సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి,ఉప సర్పంచ్ కాసారపు గంగాధర్ గౌడ్, జోగాపూర్ ఎంపీటీసీ మ్యాకల గణేష్, నాయకులు కటకం మల్లేశం, కొండ బాలకృష్ణ గౌడ్, దేవ స్వామి, సంజీవరెడ్డి,బుర్ర వెంకట్ గౌడ్, బింగి శంకర్, లింగంపల్లి బాబు, కుమ్మరి ఆశయ్య, బింగి స్వామి, మహంకాళి దాసు,కుమ్మరి చిరంజీవి, మ్యాకల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు,

# ఆవేశాగ్ని రగిల్చిన జలియన్‌వాలా భాఘ్ నరమేధం..!

(13 ఏప్రిల్ 'జలియన్‌వావా భాఘ్ నరమేధ దుర్ఘటన దినం' సందర్భంగా)

మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రులు మరియు అధిక ద్రవ్యోల్బణం పెరిగిన దుస్థితి. అధిక పన్నులు మరియు అంటువ్యాధులతో సామాన్య ప్రజాజీవనం తల్లడిల్లిన రోజులు. ఐక్యకూటమిగా జాతీయోద్యమం తిరిగి పుంజుకున్న సందర్భం. దాదాపు 13 లక్షల భారతీయ జవాన్లు విదేశాల్లో సేవలందించిన ఘడియలు. దాదాపు 43,000 మంది భారతీయ సైనికులు అమరత్వం పొందిన విచారంలో ఉన్నారు. భారతీయ జవాన్లలో బ్రిటీష్ వలసపాలన వ్యతిరేకంగా తిరుగుబాటు భావనలు రగులుకుంటున్న సమయమది. భారత్‌లో స్వాతంత్ర్య పోరాట జ్వాలలు ఎగిసిన రోజులవి. రౌలట్ చట్టంతో తిరుగుబాట్లను అణచివేయడానికి, నిర్బంధించడానికి, అనుమానితుల్ని అరెస్టు చేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టారు.

13 ఏప్రిల్ 1919 ఆదివారం రోజు భారత స్వాతంత్ర్య పోరాటంలోనే బ్రిటీష్ అధికారుల అమానవీయ దుర్ఘటనగా జలియన్‌వాలా భాఘ్ నరమేధ ఉదంతం చరిత్రలో నిలిచి పోయింది. అమృత్‌సర్ స్వర్ణదేవాలయ సమీపాన ఉన్న జలియన్‌వాలా భాఘ్ పార్కులో జరిగిన సాయంకాల అహింసాయుత సమావేశంలో పాల్గొన్న దేశ పౌరులు మరియు వైశాఖీ వేడుకల్లో నిరాయుధులైన ప్రజలు మునిగి ఉన్నారు. రౌలట్ చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేశారనే ఆవేశంతో బ్రిగేడియర్-జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ అనాలోచిత ఆదేశంతో దాదాపు 50 మంది సాయుధ బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ జవాన్లు ముందస్తు హెచ్చరికలు చేయకుండా ఘోరమైన ఫైరింగ్ ప్రారంభించారు. ఈ విచక్షణాయుత 10 నిమిషాల కాల్పుల్లో పిల్లలు, స్త్రీలు, పురుషులు 379 మంది అమాయక పౌరులు, దేశభక్తులు ప్రాణాలు కోల్పోగా, 1,200లకు పైగా గాయపడటం జరిగింది. అమృత్‌సర్‌లో సమావేశాలను రద్దు చేశామనే జనరల్ డైయర్ ప్రకటన తెలియని అమాయక ప్రజలు దేశభక్తులైన తమ సన్నిహితులు సత్యపాల్ మరియు సైపుద్దీన్ అరెస్టులను వ్యతిరేకిస్తూ జరుప తలపెట్టిన శాంతియుత సమావేశంతో పాటు పౌరులు వైశాఖీ పండుగను కూడా నిర్వహించ తలపెట్టారు. అకస్మాత్తుగా, దుర్మార్గంగా జరిగిన 1,650 రౌండ్ల ఆర్మీ ఫైరింగ్ నరమేధంలో వందలాది ప్రాణాలు గాల్లో కలవడం దేశవాసుల్లో ఆవేశాగ్నిని రగిల్చింది. భారత జాతీయ కాంగ్రేస్ వివరాల ప్రకారం ఈ నరమేధంలో 1,000కి పైగా అమరులుకాగా, 1,500 మంది గాయపడ్డారని తెలిపారు.

భారతీయ దేశభక్తులు ఈ దురంతానికి వ్యతిరేకంగా బ్రిటీష్ వలసపాలన అంతానికి సహాయ నిరాకరణోద్యమానికి నాంది పలికారు. షహీద్ భరత్ సింగ్‌లో విప్లవాగ్ని రగిల్చిన సంఘటనగా జలియన్‌వాలా భాఘ్ నిలిచింది. 1920లో దుర్ఘటన జరిగిన స్థలంలో స్మారక స్థూపాన్ని నిర్మించాలని భారత జాతీయ కాంగ్రేస్ తీర్మానించింది. 1961 ఏప్రిల్ 13న ఈ స్మారక స్థూపం అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. జనియన్‌వాలా భాఘ్‌లో నిరంతరాయంగా మండే అఖండ జ్వాలలు, భవన గోడలపై బులెట్ తగిలిన గుర్తులు, తోటలోని బావిలో దూకి మరణించిన జ్ఞాపకాలు నేడు చూపరులలో దేశభక్తిని మరియు కర్తవ్యాన్ని జాగృతం చేస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు.



జలియన్‌వాలా భాఘ్ మారణకాండకు వందేళ్లు దాటింది. అయినా భారతీయులు ఈ దుర్ఘటనను మరిచి పోలేదు. బ్రిటీష్ పాలకుల దుశ్చర్యలో ప్రాణాలర్పించిన అమాయక ప్రజల త్యాగాల పునాదుల మీద స్వర్ణ భారతాన్ని నిర్మించడానికి అందరం కంకన బద్దులమవుదాం. జై హింద్, భారత్ మాతాకీ జై.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# మినీ పోరుకి వారంలో నోటిఫికేషన్?.



హైదరాబాద్, ఏప్రిల్ 12:హైదరాబాద్, : నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ఫలితాలకు ముందే వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతోపాటు మరో ఐదు పురపాలక సంఘాలకు ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీకి సిద్ధమైంది. ఈ నెల 17న నాగార్జునసాగర్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఈనెల 30లోగా పురపాలికలకు పాలక మండళ్ల ఎలక్షన్లను పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈ మేరకు వేగం పెంచిన ఎస్ఈసీ నేడు తుది ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది.

ఇప్పటికే రిటర్నింగ్ అధికారులుసహాయ రిటర్నింగ్ అధికారుల జాబితా సిద్ధం చేసి శిక్షణ కూడా పూర్తి చేసింది. ఈనెల 14న పోలింగ్ కేంద్రాల తుది గుర్తింపు జాబితా వెల్లడి కానుంది. మేజర్ కార్యాచరణ పూర్తవడంతో మినీ పోరుకు వచ్చే వారంలో ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

నాగార్జునసాగర్ ఉప ఎన్నికకు ఓట్ల లెక్కింపు వచ్చే నెల 2న జరగనుంది. ఈలోగా పురపాలక, కొన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు పూర్తిచేయాలని ఈసీ భావిస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు శరవేగంగా జరుగుతోంది. ఈ ఎన్నికలకు మునిసిపల్ శాఖ డైరెక్టర్‌ను ఎన్నికల అధికారిగా నియమించారు. తాజాగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు తుది దశకు చేరింది. ఇక పోలింగ్ సిబ్బంది నియామకం చేసి శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే కోవిడ్ విస్తృతి నేపథ్యంలో ఆన్‌లైన్ నామినేషన్లు, ప్రచారానికి స్పష్టమైన నియంత్రణలను నిర్దేశించింది. ఇక కీలక ఘట్టంగా పేర్కొనే నోటిఫికేషన్ జారీతో పుర పోరుకు తెరలేవనుంది. తుది ఓటర్ల జాబితా వెల్లడించిన తర్వాత ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ జారీ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి ప్రతిరోజూ ఒక్కో సమీక్షతో వేగంగా ఎన్నికల నిర్వహణకు అనువుగా పావులు కదుపుతూ సిబ్బందిని సమాయత్తం చేస్తున్నారు.

సర్వం సిద్ధం

ఇక అత్యంత కీలకమైన రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజన, ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై తుది దశకు ఈసీ చేరింది. గ్రేటర్ వరంగల్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేష న్లతో పాటు అచ్చంపేట, సిద్దిపేట, జడ్చర్ల, నకిరేకల్, కొత్తూర్ మునిసిపాలిటీలకు పలు పంచాయతీల్లో ఖాళీ అయిన వార్డు సభ్యులు, ఎంపీటీసిలు, ఒక జడ్పీటీసి స్థానానికి ఎన్నికల నిర్వహణకు కార్యాచరణ వేగవంతం చేశారు.

నోటిఫికేషన్ నుంచి ఎన్నికల వరకు 15 రోజులే గడువు

పురపాలక ఎన్నికల నిర్వహణలో ఎలాంటి జాప్యం లేకుండా మొత్తం 15 రోజుల్లోనే ఎన్నికల తతంగాన్ని పూర్తి చేసేలా ప్రభుత్వం చట్టసవరణ చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం-1955లో మార్పులు చేస్తూ సెక్షన్ 33ను సవరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. చట్ట సవరణలో ప్రధానంగా నామినేషన్ల దాఖలకు మూడు రోజులకు మించకుండా గడువు నిర్దేశించింది. నామినేషన్ల పరిశీలనకు తర్వాతి రోజును కేటాయించింది. అనంతరం వరుసగా మరుసటి రోజును ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. అంటే వడివడిగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘాన్ని సమాయాత్తం చేసేలా వ్యవహారం సాగించింది. మొత్తం నోటిఫికేషన్ జారీ నుంచి ఎన్నికలకు 15 రోజుల గడువును ఖరారు చేశారు. అంటే మొత్తం ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగించాలన్న లక్ష్యంతో ఈ సవరణలు చేశారు. ఇందులో నామినేషన్‌ల స్వీకరణ నుంచి పోలింగ్ వరకు 7 రోజుల గడువు మాత్రమే పార్టీలకు ప్రచారానికి అనుకూలంగా నిర్ణయించారు.


బండపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- జడ్పీటిసి నాగం కుమార్





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ అన్నారు, మండలంలోని బండపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద జిల్లా పరిషత్ నిధులు రూపాయలు లక్షా 50 వేల తో బోరు మోటారు ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి జడ్పీటిసికి రూపాయలు ఐదు లక్షలు మంజూరు కావడం జరిగిందని ఇందులో భాగంగా లక్ష యాభై వేల రూపాయలతో బండపల్లి లో బోరు మోటర్ వేయడం జరుగుతుందన్నారు, తన నిధుల ద్వారా వచ్చిన ప్రతి పైసాను అన్ని గ్రామాలకు కేటాయిస్తామన్నారు, బండపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు, ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద బోరు మోటర్ ఏర్పాటుకు కృషి చేసిన జడ్పీటిసి కుమార్ ను అంబేద్కర్ సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి,ఉప సర్పంచ్ కాసారపు గంగాధర్ గౌడ్, జోగాపూర్ ఎంపీటీసీ మ్యాకల గణేష్, నాయకులు కటకం మల్లేశం, కొండ బాలకృష్ణ గౌడ్, దేవ స్వామి, సంజీవరెడ్డి,బుర్ర వెంకట్ గౌడ్, బింగి శంకర్, లింగంపల్లి బాబు, కుమ్మరి ఆశయ్య, బింగి స్వామి, మహంకాళి దాసు,కుమ్మరి చిరంజీవి, మ్యాకల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు,


# ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

హైదరాబాద్, ఏప్రిల్ 12: భర్తకు చూపు పోవడంతో మానసిక వేదనకు గురైన భార్య ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నార్సింగ్ఇలో జరిగింది. నర్సింగరావు, ప్రమీల దంపతులు, కొడుకు శ్రీకాంత్‌తో కలిసి నార్సింగిలో ఉంటున్నారు. అనారోగ్య కారణాలతో ఏడేళ్ల క్రితం నర్సింగరావు కంటిచూపు కోల్పోయాడు. ఆమె భార్య ప్రమీల అప్పటి నుంచి మానసిక వేదనకు గురై ఆదివారం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుం బసభ్యులు ఆమెను సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికేఆ మె చనిపోయిందని వైద్యులు తెలిపారు. మృతురాలి తనయుడి ఫిర్యాదుతో కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


ఆహ్వానము

కథతో ఒక సాయంకాలం

ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో

'సారస్వత కళానిధి' డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి రచన

అభిశప్త కథా సంపుటి ఆవిష్కరణోత్సవం

తేది: 19-04-2021 సోమవారం సాయంత్రం 6.30 గం. లకు

వేదిక: అన్నమయ్య కళావేదిక, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం

బృందావన్ గార్డెన్స్, గుంటూరు

జ్యోతి ప్రకాశనం: శ్రీ చిటిపోతు మస్తానయ్య

అధ్యక్షులు, దేవాలయ పాలకవర్గం

సభాధ్యక్షులు: శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య

అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

ముఖ్య అతిథి; గంధావిష్కర్త: జస్టిస్ కె.జి. శంకర్ హైకోర్ట్ పూర్వ న్యాయమూర్తి

ప్రసంగం- నేటి కథ- తీరు తెన్నులు: డాక్టర్ బి.వెంకటస్వామి

తెలుగు శాఖాధిపతి, డిగ్రీ కళాశాల, పెదనందిపాడు

గ్రంథ పరిచయం: శ్రీమతి కుందుర్తి స్వరాజ్య పద్మజ ప్రముఖ సాహితీవేత్త

గ్రంథ సమీక్ష: డాక్టర్ వేమూరి సత్యవతి ప్రముఖ సాహితీవేత్త

సాహితీ ప్రియులకు, సాహితీవేత్తలందరికీ ఇదే మా ఆహ్వానం


# కూకట్‌పల్లిలో 186 కేసులు

హైదరాబాద్, ఏప్రిల్ 12: కూకట్‌పల్లి ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన కరోనా పరీక్షలో 186 మందికి వైరస్ నిర్ధారణ అయింది. కూకట్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలో 24, హస్మత్‌పేట పరిధిలో& 39, జగద్గిరిగుట్ట పరిధిలో 23, బాలానగర్ పరిధిలో 39, మూసాపేట పరిధిలో 20, పర్వత్‌నగర్ పరిధిలో 23 కేససులు నమోదయ్యాయి. కేపీహెచ్‌బీలో6 6, వెంకటేశ్వరనగర్‌లో 2, పాపిరెడ్డి నగర్‌లో 10 కేసుల చొప్పున నమోదయ్యాయి.

# వ్యాక్సినేషన్ షురూ

హైదరాబాద్, ఏప్రిల్ 12: జీహెచ్ఎంసీ ఉద్యోగులు, సిబ్బందికి కరోనా వ్యాక్సినేషన్ మొదలైంది. ఇప్పటి వరకు 3 వేల మందికి టీకా వచ్చినట్లు అధికారులు తెలిపారు. సంస్థలో 30 వేల మంది ఉద్యోగులు, కార్మికులున్నారు. ఈనెల 15వ తేదీలోపు అందరికీ టీకా వేయించాలని కమిషనర్ డీఎస్ లోకేష్‌కుమార్ ఇటీవల ఆదేశించారు. మరో నాలుగు రోజులు మాత్రమే సమయముండడం, పరిమిత స్థాయిలో యుహెచ్‌సీల్లో టీకా వేస్తోన్న నేపథ్యంలో గడువులోగా అందరికీ వ్యాక్సినేషన్ పూర్తవుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు యుహెచ్‌సీల వద్ద రద్దీ ఎక్కువగా ఉండడంతో అక్కడే కార్మికులకు టీకా వేస్తుండడంతో వైరస్ సోకే ప్రమాదముందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# కరోనా ఎఫెక్ట్: కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

హైదరాబాద్, ఏప్రిల్ 12:కరోనా రెండో దశ ఉద్ధృతి దేశీయ స్టాక్ మార్కెట్లను ముంచేసింది. రికార్డు స్థాయిలో కరోనా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మదుపర్లు అమ్మకాలకు ఎగబడ్డారు. ఈ నేపథ్యంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏకంగా 1700 పాయింట్లకు పైగా నష్టపోయింది. తీవ్ర అమ్మకాల ఒత్తిడికి సూచీలు గురి కావడంతో? మార్కెట్లు ఈరోజు ప్రారంభమైన వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరి వరకు భారీ నష్టాల్లోనే పయనించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,707 పాయింట్లు కోల్పోయి 47,883కి పడిపోయింది. నిఫ్టీ 524 పాయింట్లు నష్టపోయి 14,310కి దిగజారింది.

# భారత్‌లో మరో వ్యాక్సిన్.. స్పుత్నిక్ వి టీకాకు అనుమతి!

హైదరాబాద్, ఏప్రిల్ 12:భారత్ లో మరో కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రానుంది. రష్యా తయారు చేసిన స్పుత్నిక్ వి, టీకాకు భారత్?లో అనుమతి లభించింది. టీకా అత్యవసర వినియోగానికి డీసీజీఐ అనుమతించింది. టీకాకు అనుమతుల విషయంపై సోమవారం భేటీ అయిన నిపుణుల కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

దేశంలో ప్రస్తుతం సీరం ఇనిస్టిట్యూట్ తయారు చేస్తున్న కొవిషీల్డ్, భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన కొవాగ్జిన్ టీకాలను వినియోగిస్తున్నారు. అయితే చాలా రాష్ట్రాల్లో ఆయా టీకాల కొరత ఏర్పడింది. తమకు అత్యవసరంగా టీకాలను పంపాలని వివిధ రాష్ట్రాలు కేంద్రానికి ఇప్పటికే విజ్ఞప్తి చేశాయి. ప్రముఖ ఔషధ ఉత్పత్తి సంస్థ డాక్టర్ రెడ్డీస్?.. భారత్‌లో స్పుత్నిక్-వి టీకా క్లినికల్స్ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఈ టీకాకు సంబంధించి ఇప్పటికే చాలా సమాచారాన్ని సీడీఎస్?సీఓ కోరగా డాక్టర్ రెడ్డీస్ సంస్థ అందించినట్లు తెలుస్తోంది. సుత్నిక్-వి టీకాను ఇప్పటికే అనేక దేశాల్లో వినియోగిస్తున్నారు. తాజాగా భారత దేశంలోకి కూడా అందుబాటులోకి రానుండడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రస్తుతం ఇండియాలో కొవిషీల్డ్, కొవాగ్జిన్ టీకాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. వీటికి అదనంగా రష్యాకు చెందిన స్పుత్నిక్ వి రానుంది. అంతేకాదు జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్ (బయోలాజిక్ ఇ ద్వారా), నొవావాక్స్ వ్యాక్సిన్ (సీరమ్ ద్వారా), జైడస్ కాడిలా వ్యాక్సిన్, భారత్ బయోటెక్‌కు చెందిన ముక్కు ద్వారా వేసే వ్యాక్సిన్‌లు అందుబాటులోకి రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

కాగా, భారత్ లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌తోపాటు హెటెరో బయోఫార్మా, గ్లాండ్ ఫార్మా, స్టెలిస్ బయోఫార్మా, విక్రో బయోటెక్ ఈ స్పుత్నిక్ విని తయారు చేస్తున్నాయి.

# వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ నేరాలను ఛేదించాలి

## -అడిషనల్ డిసిపి(పరిపాలన)జి చంద్రమోహన్



క్రైంబృందాలకు చెందిన పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ నేరాలను ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించాలని అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ అన్నారు. నేరాల ఛేదనకు టెక్నాలజీని వినియోగించాలని చెప్పారు.

సోమవారం నాడు కమీషనరేట్ కేంద్రంలో క్రైంబృందాల పోలీసులతో అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదలతో కృషిచేస్తే ఎలాంటి నేరాలైనా ఛేదించవచ్చున్నారు. నేరాల ఛేదనే లక్ష్యంగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు. ఇతర జిల్లాలకు చెందిన నేరాల్లో నేరస్థులు పట్టుబడే విధానాలను పరిశీలించాలని తెలిపారు. నేరాల ఛేదనకు సైబర్ ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఏతరహా నేరాలు జరిగినా సదరు నేరాలు ఎలాంటి నేరస్థులు చేస్తారో నేరం జరిగిన వెంటనే అంచనాకు రావాలని సూచించారు. నేరాల ఛేదనకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతోపాటు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ముందుకుసాగినట్లయితే కరుడుగట్టిన నేరస్థులను పట్టుకోవచ్చని పేర్కొన్నారు. క్రైంబృందాల్లో పనిచేస్తున్న పోలీసులు నెలకు ఒక నేరాన్నైనా ఛేదించాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. క్రైంబృందాల్లోని సభ్యులు పరస్పర సహకారంతో ముందుకుసాగుతూ సమాచార సేకరణ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. పాతనేరస్థులు ప్రస్తుతం ఏంచేస్తున్నారనే విషయంపై ఎప్పటికప్పుడు సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరిగిన నేరాలతో పాటు గతంలో జరిగిన నేరాలను సమీక్షించారు. నూతనోత్సాహంతో పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు.

ఈ సమావేశంలో సిసిఎస్ ఎసిపి కె శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ జవ్వాజి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):గొప్ప సాంఘిక సంస్కర్త, ఆలోచనాపరుడు, తాత్వికవేత్త, రచయిత మహాత్మా జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

జ్యోతిబా పూలే మహిళల విద్యకు వారి సాధికారతకు కట్టుబడి జీవితాంతం విశేషకృషి చేశారని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ కొనియాడారు.

సాంఘికసంస్కరణల పట్ల ఆయన అంకితభావం రాబోయే తరాలకు ఒక స్ఫూర్తిగా ఉంటుందని ప్రధానమంత్రి అన్నారు.

# పండ్లు ఉన్న చెట్టుపైనే అందరూ రాళ్లు వేస్తారు: జగన్




హైదరాబాద్, ఏప్రిల్ 12:ఉగాది పండుగను పురస్కరించుకుని వాలంటీర్లకు సత్కారం, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని కృష్ణా జిల్లాలో సీఎం జగన్ సోమవారం నాడు ప్రారంభించారు. వాలంటీర్లకు ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను సీఎం జగన్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ, వార్డు వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. పరిపాలన అంతా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతోందని.. లంచం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్నారని ప్రశంసించారు. వాలంటీర్లు రూపాయి లంచం తీసుకోకుండా పని చేస్తున్నారని, ప్రతి కుటుంబం వాలంటీర్‌ను తమ ఇంట్లోని సభ్యుడిగా భావిస్తున్నారని జగన్ కితాబిచ్చారు. ఇలాంటి వ్యవస్థపై కూడా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. వాలంటీర్లు క్రమశిక్షణతో ఉ ండి.. ఇలాంటి విమర్శలు పట్టించుకోవద్దని సూచించారు. పండ్లు ఉన్న చెట్టుపైనే రాళ్లు వేస్తారని.. మానవ సేవే మాధవ సేవ అని వాలంటీర్లు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఇకపై ప్రతి ఏడాది వాలంటీర్లను సత్కరిస్తామని జగన్ ప్రకటించారు.

# నాయకులకు నో మాస్క్?



హైదరాబాద్, ఏప్రిల్ 12:కరోనా నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాల్సిందే. ప్రభుత్వం కూడా మాస్కులు ధరించని వారిపై జరిమానాలు విధిస్తోంది. మరీ ఎన్నికల వేళ ప్రచారం చేస్తున్న నేతలే మాస్కులు ధరించడం లేదు. నాగార్జున్ సాగర్ ఉపఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ నాయకులు ఒక్కరు కూడా మాస్కు ధరించలేదు. మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు సాగర్ టీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కూడా మాస్క్ లేకుండానే ప్రచారం చేస్తున్నారు. అంతే కాదు ప్రచారం రోడ్ షోకు వచ్చిన టీఆర్ఎస్ కార్యకర్తలకు ఎవరు కూడా మాస్క్ ధరించలేదు. రాష్ట్రంలో ఓ వైపు కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తోంది. రోజు రోజుకు కేసులు రెట్టింపవుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మాస్క్ ధరించడం ఒక్కటే కరోనాను అడ్డుకట్ట వేసే మార్గం. ఇలాంటి సమయంలో ప్రజాప్రతినిధులు..అందులోనా అధికార పార్టీనాయకులే మాస్కులు ధరించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూల్స్ సామాన్యులకేనా?.మంత్రులకు వర్తించవా ఉండవా అని ప్రతిపక్ష నాయకులు ఫైర్ అవుతున్నారు.

ఓ వైపు మాస్క్ ధరించకుంటే వెయ్యి రూపాయల ఫైన్ విధించాలనన్న నిబంధన తీసుకువచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే 6,500 మందికి మాస్క్ ధరించని వారికి జరిమానా విధించింది. మరీ ప్రభుత్వంలోని నాయకులే మాస్కులు ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు.

పార్టీలు ఏర్పాటు చేస్తున్న మీటింగ్లకు వచ్చే ప్రజలు కూడా మాస్కులు ధరించకపోవడంతో కరోనా కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఓ వైపు కరోనా ఉధృతి తీవ్రతరమవుతోంది. మునిపెన్నడు లేని విధంగా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఈ తరుణంలో మాస్కు పెట్టుకోకుంటే ఫైన్ విధించాలని నిబంధనలు విడుదల చేసిన ప్రభుత్వంలోని నాయకులే ఇలా మాస్కులు ధరించకుండా బహిరంగా సమావేశాలకు నిర్వహించడం విమర్శలుకు తావిస్తోంది. కరోనా ప్రజలే వస్తుందా? మాస్కులు లేకుండా సభలు, మీటింగ్లు నిర్వహించే నాయకులకు రాదా ? అని ప్రశ్నిస్తున్నారు.

# కేసీఆర్ సాయం కోసం ప్రైవేటు టీచర్ల దరఖాస్తులు

కరీంనగర్. ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి): : రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు టీచర్లను ఆదుకునేందుకు ప్రకటించిన కెసిఆర్ సహాయం కోసం ప్రైవేట్ ఉపాధ్యాయుల దరఖాస్తులు అందిస్తున్నారు. ప్రైవేటు- ఉపాధ్యాయుల దీన స్థితిని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 2 వేలు, 25 కిలోల బియ్యం అందజేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పట్టణంలోని క్రిసెంట్ పాఠశాలలో కేసీఆర్ సాయానికి టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో షబీన్, భవాని, శ్రీవాణి, ముజార, సరిత తదితరులున్నారు.

# టీకా ఉత్సవ ప్రారంభం, కరోనాపై రెండో అతిపెద్ద యుద్ధం: ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):వాక్సినేషన్ ఉత్సవం- టీకా ఉత్సవ్ కరొనాపై రెండో యుద్దానికి ప్రారంభమని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. టీకా ఉత్సవ్, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి రోజున ప్రారంభమైంది.ఇది ఏప్రిల్ 14 బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగుతుంది.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఒక సందేశం ఇస్తూ, టీకా ఉత్సవానికి సంబంధించి నాలుగు అంశాలనుప్రస్తావించారు. ఒకటి ప్రతి ఒక్కరికీ టీకా అంటే,

నిరక్షరాస్యులు , వృద్ధులు వంటి వారికి టీకా కోసం వెళ్ళలేని వారికి సహాయం చేయాలన్నారు.

రెండోది, ప్రతిఒక్క రూ - మరొకరికి చికిత్స అందించేలా చూడడం. అంటే కరొనా చికిత్స కు సంబంధించి పరిజ్ఞానం లేనివారు, వనరులు లేని వారికి కరోనా చికిత్స అందేలా చూసేందుకు సహాయపడడం.

మూడోది ప్రతి ఒక్కరూ- మరొకరిని కాపాడడం అంటే, నేను మాస్కు ధరించి నన్ను నేను కాపాడు కోవడం తో పాటు ఇతరులను కాపాడుతాను. ఇది నొక్కి చెప్పాలి.

చివరగా నాలుగోది, సమాజం, ప్రజలు మైక్రో కంటైన్‌మెంట్ జోన్‌లను ఏర్పాటు చేయడంలో ముందుండాలి. కుటుంబ సభ్యులు కమ్యూనిటీ సభ్యులు మైక్రో కంటైన్‌మెంట్ జోన్లను ఏర్పాటు చేయాలి. ఒక్క పాజిటివ్ కేసు వచ్చినా సరే భారత్ వంటి జనసాంద్రత ఎక్కువ గల దేశంలో కరోనా పై పోరాటంలో మైక్రో కంటైన్‌మెంట్ జోన్లు కీలకమని ప్రధానమంత్రి అన్నారు.

కోవిడ్ పరీక్షలు,అవగాహన పై దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఇది సమాజం,పాలనా యంత్రాంగం ప్రాథమికకృషి కావాలని ఆయన అన్నారు.

మనం వాక్సిన్ ఏమాత్రం వృధాకాని దశకు చేరుకోవాలని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. గరిష్ఠ స్థాయిలో వాక్సిన్ సామర్థ్యాన్ని వినియోగించుకోవడం , మన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మార్గమని ప్రధానమంత్రి అన్నారు.

మైక్రో కంటైన్‌మెంట్ జోన్లపై అవగాహనపైనే మన విజయం ఆధార పడి ఉ ంటుందని ప్రధానమంత్రి అన్నారు. అనవసరంగా ఇంటినుంచి బయటకు రాకుండా ఉ ండడం, అర్హులైన వారందరూ వాక్సిన్ వేయించుకోవడం, మనం కోవిడ్ నిబంధనలైన మాస్కు ధరించడం, సామాజికదూరం పాటించడం వంటి ఇతర కోవిడ్ ప్రోటోకాల్స్‌ను పాటించడంపై మన విజయం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

వ్యక్తిగత స్థాయిలో సామాజిక, పాలన యంత్రాంగం స్థాయిలో రాగల నాలుగురోజులు టీకా ఉత్సవానికి సంబంధించి లక్ష్యాలు నిర్దేశించుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యం, అవగాహన, చైతన్యం, బాధ్యతాయుత వ్యవహరణ ద్వారా మరోసారి మనం కోవిడ్‌ను కట్టడి చేయడంలో విజయం సాధించగలమని ప్రధానమంత్రిఅన్నారు.

దవాయి భి, కడాయి భి -ఔషధంతోపాటు జాగ్రత్తకూడా అని ప్రధానమంత్రి గుర్తుచేశారు.

# దేశంలో కొవిడ్ పరిస్థితులు మెరుగుపడే వరకు ఇంజెక్షన్ రెమ్‌డెసివిర్ మరియు రెమ్‌డెసివిర్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ కావలసిన ముడిపదార్థాలు (ఏపిఐ) ఎగుమతులను కేంద్రం నిషేధించింది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):భారతదేశం ఇటీవల కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. 11.04.2021 నాటికి దేశంలో 11.08 లక్షల క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. అవి క్రమంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొవిడ్ రోగుల చికిత్సలో ఉపయోగించే ఇంజెక్షన్ రెమ్‌డెసివిర్ డిమాండ్ పెరగడానికి దారితీసింది. రాబోయే రోజుల్లో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది.

ఎం/ఎస్ గిలియడ్ సైన్సెస్, యూఎస్ఏ తో స్వచ్ఛంద లైసెన్సింగ్ ఒప్పందం ప్రకారం ఏడు భారతీయ కంపెనీలు రెమ్‌డెసివిర్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వీటికి నెలకు సుమారు 38.80 లక్షల యూనిట్ల సామర్థ్యం ఉంది.

పై విషయాల దృష్ట్యా, పరిస్థితి మెరుగుపడే వరకు భారత ప్రభుత్వం ఇంజెక్షన్ రెమ్‌డెసివిర్ మరియు రెమ్‌డెసివిర్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ కావలసిన ముడిపదార్థాలు (ఏపిఐ) ఎగుమతులను నిషేధించింది.

అదనంగా, ఆసుపత్రి మరియు రోగులు రెమ్‌డెసివిర్‌కు సులభంగా పొందేందుకు భారత ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకుంది:

1. రెమ్‌డెసివిర్‌కు సంబంధించి అందరు దేశీయ తయారీదారులు తమ వెబ్‌సైట్‌లో వారి స్టాకిస్టులు / పంపిణీదారుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. తద్వారా ఔషధలను పొందేందుకు అవకాశం లభిస్తుంది.

2. డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్లు మరియు ఇతర అధికారులు స్టాక్లను ధృవీకరించడానికి మరియు ఇతర అక్రమాలను నిరోధించడానికి తనిఖీలు చేయాలని మరియు హోర్డింగ్ మరియు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శులు ఈ కార్యక్రమాన్ని సంబంధిత రాష్ట్రాలు/యుటిల డ్రగ్ ఇన్స్‌పెక్టర్లతో సమీక్షిస్తారు.

3. రెమ్‌డెసివిర్ ఉత్పత్తిని పెంచడానికి ఫార్మాస్యూటికల్స్ విభాగం దేశీయ తయారీదారులతో సంప్రదింపులు జరిపింది.

నిపుణుల కమిటీ అనేక చర్చల తరువాత "నేషనల్ క్లినికల్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్ ఫర్ కొవిడ్-19" అభివృద్ధి చేయబడిందని, మరియు కోవిడ్ చికిత్సకు మార్గదర్శక పత్రం అని భారత ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

కొవిడ్-19 రోగుల చికిత్స ప్రోటోకాల్‌లో రెమ్‌డెసివిర్ ఇన్వెస్టిగేషనల్ థెరపీగా జాబితా చేయబడింది. సమాచారం మరియు భాగస్వామ్య నిర్ణయం తీసుకోవడం చాలా అవసరం. అంతేకాకుండా వివరణాత్మక మార్గదర్శకాలలో పేర్కొన్న సూచనలు గమనించాలి.

ఈ దశలను ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలోని అన్ని ఆసుపత్రులకు మళ్ళీ తెలియజేయాలని మరియు సమ్మతిని పర్యవేక్షించాలని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించబడింది.

# అర్హత ఉన్నవారందరికీ "టీకా ఉత్సవ్" లో టీకాలు వేయాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):అర్హులైన వారికి అవసరం వున్నవారికి టీకాలు వేయడం ద్వారా "టీకా ఉత్సవ్" జరుపుకోవాలని కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి సిబ్బంది, ప్రజాసమస్యలు , పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖల(స్వతంత్ర ) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపు ఇచ్చారు. "టీకా ఉత్సవ్"పై ఈ రోజు వర్చువల్ విధానంలో జరిగిన చర్చలో వృత్తిరీత్యా వైద్య నిపుణునిగా మరియు డయాబెటాలజిస్ట్ గా గుర్తింపు పొందిన డాక్టర్ జితేంద్రసింగ్ పాల్గొన్నారు. ఈ చర్చలో కోవిడ్ నివారణకు దేశంలో అమలు జరుగుతున్న చర్యలను వివరించిన ,మంత్రి దీనిని పూర్తిగా నివారించడానికి వ్యక్తిగత సామాజిక కృషి అవసరమని స్పష్టం చేశారు.

టీకాల కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ టీకాను తీసుకుంటూ తమ స్నేహితులు, సన్నిహితుల్లో టీకాలపై వున్న అపోహలు, అభ్యంతరాలను తొలగించడానికి ప్రయత్నించాలని మంత్రి అన్నారు. కోవిడ్ బారిన పడి కోలుకున్నవారు ఈ అంశంలో గురుతర బాధ్యతను నిర్వహించాలని ఆయన అన్నారు. వ్యాధి బారిన పడినపుడు తాము ఎదుర్కొన్న సమస్యలను వివరించడం ద్వారా వీరు ప్రజల్లో టీకాలపై అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ టీకాను తీసుకొనేలా చూడడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ సూచించిన నాలుగు సూత్రాల మంత్రం అమలు జరగాలని మంత్రి అన్నారు. (తి) ప్రతి ఒక్కరూ మరో వ్యక్తికీ చికిత్స ఇవ్వాలి (తితి) ప్రతి ఒక్కరూ మరొకరు టీకా తీసుకునేలా చూడాలి (తితితి) ప్రతి ఒక్కరూ మరో వ్యక్తిని రక్షించాలి (తిల) సూక్ష్మ స్థాయిలో కట్టడి కేంద్రాల ఏర్పాటు అన్న నాలుగు సూత్రాల మంత్రం అమలు జరగాలని అన్నారు. రానున్న నాలుగు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత, సామాజిక, పరిపాలనా స్థాయిలో అమలు చేయాలని మంత్రి అన్నారు. టీకా తీసుకున్న తరువాత కూడా ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణతో మెలగాలని మంత్రి అన్నారు.

ఒకసారి కోవిడ్ బారిన పడి కోలుకున్న వారికి ఇది తిరిగి సోకాదన్న అపోహ నుంచి ప్రతి ఒక్కరూ బయటపడాలని డాక్టర్ జితేంద్రసింగ్ సూచించారు. వ్యాధి వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని దీనివల్ల కోవిడ్ తిరిగి సోకదని భావించడం మంచిది కాదని మంత్రి హితవు పలికారు. వ్యాధికి సంభందించినఅంశాలపై వైద్యులు ఇప్పటికీ పరిశోధనలను సాగిస్తున్నారని అన్న మంత్రి సమస్యకు పరిష్కారం లభించడానికి దీర్ఘ కాలం పట్టే అవకాశం ఉందని అన్నారు. ఇంతవరకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించక తప్పదని మంత్రి స్పష్టం చేశారు. నియంత్రణ, నివారణ అంశాలు కోవిడ్ విషయంలో కీలకంగా వుంటాయని మంత్రి అన్నారు. జీవన శైలిపై కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని మంత్రి తెలిపారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ, మంచి ఆహారం శారీరక శ్రమతో కోవిడ్తో సహా డయాబెటిస్ మెల్లిటస్, హైపర్‌టెన్షన్, కరోనరీ గుండె జబ్బులు వంటి అనేక ఆధునిక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునని మంత్రి అన్నారు.

# క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి సోపానాలు

## - టిఆర్ఎస్ నాయకులు మ్యాకల ఎల్లయ్య

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి సోపానాలనీ చందుర్తి మండల టీఆరేఎస్ నాయకులు మ్యాకల ఎల్లయ్య అన్నారు.

చందుర్తి మండలం రామరావుపల్లిలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్×జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శనివారంతో ముగిసాయి, ఈ సందర్భంగా ముఖ్యథిగా పాల్గొని విజేతలకు ఎల్లయ్య బహుమతులు పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, ఆరోగ్యం, ఏకాగ్రత, సంగ్రహన శక్తి సైతం పెరుగుతుంద న్నారు.,వేసవిలో విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలన్నారు, క్రీడలపట్ల ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సాహిండంతో పాటు పోటీల నిర్వాహణకు ఎళ్లవేళలా తనవంతు చేయూతనిస్తానన్నారు, కాగా నెల రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన పోటీల్లో 40కి పైగా జట్లు పాల్గొనగా ఎదుగట్ల జట్టు ప్రథమ బహుమతి 20,000 గెలుచుకోగా, ద్వితీయ బహుమతి 10,000 రామరావుపల్లి జట్టు కైవసం చేసుకుంది ఈ జట్లకు నగదుతో పాటు



షీల్డులు అందజేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు కమలాకర్ రావు, ఎదురుగట్ల సర్పంచ్ సోయినేని కరుణాకర్, ఉప సర్పంచ్ అడ్డగట్ల లావణ్య ఆనందం, ఎదురుగట్ల ఉప సర్పంచ్ పొన్నం మహేశ్, మాజీ సర్పంచ్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పెద్దిగారి మహేష్, ఒడిజె తిరుపతి, ద్యావనపల్లి తిరు పతి రావు, నిట్టు నరేష్, ఎల్లాల మల్లారెడ్డి, పెదిగారి మోహన్, ఒడిజె తిరుపతి, నాయిని నాగరాజు, ఒడిజె జలేందర్, భైరగోని మారుతి,శ్రీరాముల శ్రీనివాస్,సింగారపు శ్రీ హరి, గొజ్జిగారి సంజీవ్,ఎల్లాల నర్సిం హా రెడ్డి, పెద్ది బీరయ్య, గౌంటి అనీల్,గడ్డం అనీల్,యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు,

# ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

కరీంనగర్. ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి): యైటింక్లయిన్‌కాలనీ ఆర్జీ2 ఏరియా ఓసీపీ3లో జనరల్ మజ్దూర్‌గా పని చేసిన సుంకరి వెంకటస్వామి కరోనా సోకి గత సెప్టెంబర్ 7న మరణించగా కోవిడ్-19 ఎక్స్‌గ్రేషియా కింద రూ. 15లక్షల చెక్కు మంజూరు కావడంతో సోమవారం జీఎం వెంకటేశ్వర్‌రావు వారి కుటుంబానికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ , అధికారులు సాంబయ్య, మురళీకృష్ణ, ప్రదీప్‌కుమార్, వేణుగోపాల్, సురేందర్, పిట్ కార్యదర్శి భేతి చంద్రయ్యలు పాల్గొన్నారు.



# స్వగ్రామం పై మమకారం..

## -విద్యార్థులను క్రీడా వైపు మళ్లీస్తున్న మునిందర్ రెడ్డి...

## -అథ్లెటిక్స్‌లో విద్యార్థులకు మెలుకువలు...



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):స్వగ్రామంపై మమకారంతో.. పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో చిన్నారి విద్యార్థులను క్రీడల వైపు మళ్లిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నాడు,

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి మునిందర్ రెడ్డి బిపిఈడి చదివారు, మునిందర్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటు ఉపాధ్యాయునిగా ఇటు వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాడు, ప్రభుత్వ కొలువు రాకపోవడంతో మునీంద్రరెడ్డి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్ళాడు, మళ్లీ స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం చేస్తూ ఉదయం,సాయంత్రం పూట చిన్నారి విద్యార్థులను క్రీడల వైపు మళ్లీ స్తున్నాడు, గ్రామంలో 20 మంది చిన్నారి విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి జూనియర్,సబ్ జూనియర్ విభాగాలకు ఎంపికచేశారు,గ్రామ సమీపంలోని బావుసాయిపేట మూలవాగు, కిష్టం పేట, ఎన్గల్ గ్రామాల వైపు విద్యార్థులను తీసుకెళ్లి రన్నింగ్ తో పాటు పలు రకాల వ్యాయామాలను నేర్పిస్తున్నారు, ముఖ్యంగా విద్యార్థులకు అథ్లెటిక్స్ క్రీడలపై ఎక్కువ శిక్షణ ఇస్తున్నారు, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొనేందుకు పలువురు విద్యార్థులను సిద్ధం చేశారు,మునిందర్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 1998లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల కరీంనగర్ నుండి క్రీడల్లో పాల్గొని చాంపియన్ గా నిలిచాడు, 3 సార్లు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొన్నాడు, గ్రామంలోని విద్యార్థులను క్రీడా పోటీలకు సిద్ధం చేస్తుండగా కొడిమ్యాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఏనుగు తిరుపతి రెడ్డి క్రీడా దుస్తులను అందజేశారు, మానవతా దృక్పథం, సేవా భావంతో విద్యార్థులను క్రమశిక్షణ వైపు మళ్లీస్తున్న మునిందర్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు,

# ఐబీ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభించిన గులాం అహ్మద్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):43వ డివిజన్ పరిధిలో ఐబీ చౌరస్తాలో ఎంఐఎం నాయకుడు, సామాజిక సేవకుడు అన్నేమల్ల సురేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా, డివిజన్ లో అన్ని విధాల ఉచిత సేవలందిస్తున్న సురేశ్ ను డివిజన్ ప్రజలు ఆదరించాలన్నారు. చల్లని మట్టి రంజన్లతో కోవిడ్ రహిత కాపర్ గ్లాసులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో 43వ డివిజన్ అధ్యక్షుడు జావిద్, అన్నేమల్ల సురేశ్, గజ్జెల రవీందర్, షేక్ రఫీ, కోట శ్యామ్ కుమార్, ఆరిఫ్, బియబాని, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న 5వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12 (నేటినిజం ప్రతినిధి):కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ 5, 27 డివిజన్ల లో యజ్ఞంలా కొనసాగుతోంది. సోమవారం మొహ్సిన్ ఖన అర్బన్ హెల్త్ సెంటర్ లో 5వ డివిజన్ కార్పొరేటర్ జహెరా బాను-దబిరుద్దీన్ దంపతులు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈనెల 7వ తేదీన జిల్లా కలెక్టర్ శశాంక 5, 27వ డివిజన్ల లో వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం పర్యటించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమితో పాటు 20 మంది ఈ రెండు డివిజన్ల నుండి కలెక్టర్ ముందు వ్యాక్సిన్ తీసుకున్నారు. 45 సంవత్సరాలు దాటినా ప్రతిఒక్కరు వ్యాక్సిన్ తీసుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం యూత్ లీడర్ అజహర్ దబీర్ లు విస్తృతంగా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. వ్యాక్సిన్ పై అపోహలపై అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం రోజువారీగా వ్యాక్సిన్ తీసుకున్న వారి సంఖ్య వందల్లోకి వెళ్ళింది. దీనితో జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడి ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బందిని అభినందిస్తున్నారు.

# ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయండి ? పువ్వాడకు వినతి

ఖమ్మం ఏప్రిల్ 12:పేద, నిరుపేద, మధ్యతరగతి ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం, వికాసం, వారి గౌరవప్రద జీవన మనుగడ కోసం వెంటనే ప్రకటించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి ప్రతినిదులు వినతిపత్రాన్ని అందజేశారు. 2018 లో శాసనసభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ అభివృద్ధి ప్రదాత, అపర భగీరధుడు, ఉద్యమ రథసారథి, ఉద్యమాల వేగుచుక్క, సబ్బండ వర్గాల సంక్షేమ పరిపాలకులు, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు టి.ఆర్.ఎస్ పార్టీ మేనిఫెస్టో చేర్చిన, ఆర్యవైశ్య కార్పొరేషన్ ను, వెయ్యి కోట్ల రూపాయల నిధులతో .పూర్తి చట్టబద్ధత భద్రత తో సత్వరమే ఏర్పాటు చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న పువ్వాడ అజయ్ కుమార్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి నాయకులు వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి రవి మాట్లాడుతూ. ? గతంలో కే.సీ.ఆర్ ప్రకటించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేసఆర్యవైశ్యుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కనికిచర్ల రజని , లక్ష్మణ నగేష్. కొల్లా రామారావు, కందిబండ బిక్షమయ్య, వేముల నరేష్ నాళ్ల భానుచందర్, కొంకిమళ్ల మృత్యుంజయరావు, వెంపటి రంగారావు, కొత్తా గణేష్ మాజీ పురపాలక సభ్యులు పెనుగొండ ఉపేందర్ దితరులు పాల్గొన్నారు





# ప్లవనామ ఉగాది వత్సరమా! నీ ఆగమనం - "ఫలవంతం"



-శారద శృంగేరి
సెల్: 9490261119

## పరిచయం

యుగమునకు ఆది యుగాది, అలాగే ఈ పండుగకు ఇతిహాస ప్రాముఖ్యతను కలిగి ఉండటం విశేషం. త్రేతాయుగములో శ్రీరామచంద్రుడు అరణ్యవాసం ముగించుకుని అయోధ్యకు చేరి, ఉగాది రోజున పట్టాభిషేకం జరిగినదని ఇతిహాసాలు చెబుతున్నాయి. అలాగే శాలివాహన శకారంబం కుడా ఇదే రోజున ప్రారంభించబడినదని చరిత్ర చెబుతోంది. ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి, వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేసాడన్నది పెద్దల భావన. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. తెలుగురాష్ట్రాలకు ఉగాది పండుగ ప్రత్యేకమైన పండుగ. ఉగాది తెలుగు సంవత్సరాదిగా పరిగణిస్తారు. ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పద్వాగానూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేరుతోను, సిక్కులు వైశాఖీగానూ, బెంగాలీలు పొయ్‌లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు. ఉగాది అచారాలుగా ఈ రోజున వేపపువ్వు పచ్చడి, పంచాంగ శ్రవణము, మిత్రదర్శనము, ఆర్యపూజనము, గోపూజ, ఏరువాక అనబడే ఆచారాలు పాటిస్తారు.

### ఉగాది ప్రాశస్త్యం :

ఉగస్య ఆది: "ఉగ" అనగా నక్షత్ర గమనము – జన్మ ఆయుష్షు అని వీటికి 'ఆది' 'ఉగాది' అనగా ప్రపంచం యొక్క జన్మఆయుష్షులకు మొదటి రోజు కనుక ఉగాది అయినది. 'యుగము' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగము' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది – వసంతములకు విడదీయరాని బంధం. సూర్యునికి, సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృ స్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణాల్లో చెప్పబడింది. మానవుల లెక్క ప్రకారం 432,00,00,000 సంవత్సరాలు బ్రహ్మకు ఒక పగలు, రాత్రి కూడా అంతే, అంటే 864,00,00,000 సంవత్సరాలు బ్రహ్మకు ఒక రోజుగాను, ఇలాంటివి 360 రోజులైతే ఆయనకు ఒక ఏడాది పూర్తయినట్లు లెక్క అంటే బ్రహ్మ వందేళ్ళ ఆయుష్షు మూడు లక్షల పదకొండు వేల నలభై కోట్ల సంవత్సరాలు. ఇప్పటి వరకు ఆరుగురు బ్రహ్మలు సృష్టి కార్యాలు ముగించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఏడో బ్రహ్మ ద్వితీయ పరార్థంలో ఉన్నాడు. అంటే ఆయన వయసు ప్రస్తుతం 51 ఏళ్ళు. ఈ కలియుగం ప్రమాది నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమినాడు ప్రారంభమైంది. ఈ కల్పం ప్రారంభమై 197,29,49,114 ఏళ్ళు పూర్తి అయినట్లుగాను ఇప్పుడు మనం వైవస్వత మన్వంతరంలోని కలియుగంలో ఉన్నామంటూ పండిత ఉవాచ.

## ఉగాదిపచ్చడి సేవనం "కరోనా" ఆమడదూరం

### ఉగాది పండుగ సంబరం:

ఉగాది పర్వదినాన ప్రధానంగా చేయవలిసిన మూడు విధులున్నాయి. అందులో మొదటిది సూర్యోదయానికి ముందే నువ్వులనూనే తలకు పెట్టుకుని, పెద్దల ఆశీర్వాదం తీసుకుని, శరీరానికి సున్నిపిండితోనూ కుంకుడు కాయల రసముతో తలంటు స్నానం చేయడం, నూతన వస్త్రాలను ధరించి, ఆ తదుపరి షడ్రుచుల సమ్మేళనంగా తయారుచేసిన ఉగాదిపచ్చడిని నైవేద్యంగా లక్ష్మిదేవి, ఇతర దేవి దేవత మూర్తులకు సమర్పించిన అనంతరం ఇంటిల్లిపాది సేవించడము, రెండవ విధిగాను, తద్వారా లక్ష్మిదేవి, ఇతర దేవిదేవతామూర్తుల అనుగ్రహం కలుగుతుందనీ, ఆచరించడం సంప్రదాయంగాను, మన తెలుగువారు వృత్తిరీత్యా, ఏ దేశాలలో ఉన్నా కూడా వారు సైతం ఆచరిస్తూ, తరతరాల తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాల విలువల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని నిలబెట్టడం ముదావహం.

### ఉగాది పచ్చడి సేవనం :

ఉగాది పచ్చడి సేవనం "ఈ వసంత ఋతువుకు సంజీవిని" గా సంప్రదాయముగా తరతరాల నుండి ప్రాముఖ్యతను కలిగి ఉంది. అందులో మిళితమైన షడ్రుచులు దేహానికి అపర సంజీవినిగా పని చేస్తుందనీ, అందునా ఈ కరోనా రెండొవసారి స్వైర విహారం చేస్తున్నందున దాని ఆట కట్టేది ఉగాది పచ్చడి సేవనం అంటూ ఆయుర్వేద వైద్య నిపుణులు వక్కాణిస్తున్నారు. కనుక అందరం ఉగాది పచ్చడి సేవించి కరోనాని ఆమడ దూరానికి తరిమేద్దాం. ఈ నవనవోన్మేష శ్రీ 'ప్లవనామ' ఈ "ఉగాది ఫలవంతం షడ్రుచులు " తెలుగు సంవత్సరాలలో 35వ సంవత్సరం , జ్యోతిష్యశాస్త్ర ప్రకారముగా చూసినప్పుడు, కొత్త ఆశలను మోసుకొస్తున్న 'ఉగాది'. శ్రీ 'ప్లవనామ'కి స్వాగతం, సుస్వాగతమంటూ...నీ రాక శ్రీకరం, శుభకరం... నీ రాకను ఈశ్వరానుగ్రహముగా తలచి, రాబోతున్న ఏడాది కాలానికి సుఖ దు:ఖాలకూ, కష్టసుఖాలకు నిలబడి, వేటినయినా శ్రీ ప్లవనామ' 'ఉగాది' అందరి కోరికల్ని తీర్చేందుకు, ఏడాది పొడుగునా జీవితంలో చవి చూసే అనుభవాలకు తార్కాణంగా, షడ్రుచుల సమ్మేళనంగా ఉగాది పచ్చడిని సేవించడం తెలుగు వారి ఆనవాయితీగా (బెల్లం – తీపి ఆనందానికి సంకేతంగా, ఉప్పు– జీవితంలో ఉత్సాహంగా ఉండేందుకు, వేప పువ్వు– చేదు జీవితంలో ఎదుర్కొనే బాధలకు సంకేతంగా, చింతపండు– పులుపు నేర్పుతో చాకచక్యంగా వ్యవహరింపవలసిన పరిస్థితులను తట్టుకుని నిలబడే ఆత్మస్థైర్యాన్ని, పచ్చిమామిడి ముక్కలు – వగరు కొత్త సవాళ్ళు ఎదుర్కోకలగటం కారం – సహనం కోల్పోయేలా చేసే పరిస్థితులు నివారించే గుణాది విశేషాలు కలగలిపిన షడ్రుచుల ఉగాది పచ్చడిని వసంత మాసంలో పుచ్చుకోవడం అనాదిగా తెలుగు వారికి తరతరాల సంప్రదాయంగా మారింది. దానితో పాటు మానవ శరీరంలో పేరుకుని ఉన్నవాత, పిత్త, కఫాదులను దునుమాడి మనిషిని ఆయురారోగ్యవంతుడుగా మార్చేందుకు దోహదపడుతుందని ప్రతీతి.

### పంచాంగ శ్రవణం:

ఇక ఉగాది రోజు మూడవ ముఖ్యమైన అంశంగా, ఆచరణాత్మకమైనది. "పంచాంగ శ్రవణం". ఉగాది రోజు దేవాలయంలో గానీ, గ్రామ చావడిలో గానీ, కూడలిలో గానీ, ఇంట్లో అయితే యజమానే స్వయంగా, పంచాంగ శ్రవణాన్ని చేయడం ఆచారం. 'పంచాంగం' అంటే ఇదు అంగాలని అర్ధం. తిధి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనేవి ఆ ఐదు అంగాలు! ఈ ఐదింటితో కూడిన "పంచాంగాన్ని – ఉగాది రోజున వివిధ దేవతలతోపాటు పూజించి, పంచాంగ శ్రవణం చేయాలి. "పంచాంగ శ్రవణం' చేసేటప్పుడు ఉత్తరాభిముఖంగా కూర్చుని వింటే మంచిదని పండితులు చెబుతుంటారు. "పంచాంగ శ్రవణం' చేసినవారికీ, విన్న వారికీ కూడా సూర్యుడు శౌర్యాన్ని, తేజస్సునీ, చంద్రుడి వైభవాన్నీ, కుజుడు సర్వమంగళాలనూ, బుధుడు బుద్ధివికాసాన్నీ, గురుడు గురు కృపనూ, జ్ఞానాన్నీ, శుక్రుడు సుఖాన్నీ, శని దు:ఖరాహిత్యాన్నీ, రాహువువల్ల ప్రాబల్యం, కేతువు ప్రాధాన్యతా లభింపచేస్తారు. "పంచాంగ శ్రవణం'లో ముఖ్యంగా సంవత్సర ఫలితాలు తెలుసుకోవాలన్న ఆత్రుత ఎక్కువగా కనపడుతుంటుంది. ఈ ఉగాది ప్లవ నామ తెలుగు సంవత్సరాలలో వచ్చే 35 వ సంవత్సరం గాను, జ్యోతిష్య శాస్త్ర ప్రకారముగా చూసినప్పుడు, ఈ సంవత్సరంలో జన్మించిన వారు కళల్లో విశేషంగా రాణిస్తారని, సృజనశీలురై ఉంటారనీ, వివిధరకాల వస్తువుల్ని సేకరించే అలవాటు ఉంటుందనీ, నిరంతరం ఆలోచిస్తూ ఉంటారనీ, స్నేహంపట్ల అంతగా విశ్వాసం, ధైర్యముతో పనులు చక్క పెడతారని, అన్ని నక్షత్రాల వారికీ ఫలవంతంగా ఉంటుందని శాస్త్రం ఘోషిస్తోంది. సంవత్సరపరంగా చూసుకున్నప్పుడు ఈ సంవత్సరంనకు కళలు, సృజనాత్మక శక్తి, రచయితలకు కళాకారులకు మంచి స్ఫూర్తిదాయకమైనది.

**కవులకు విందు పసందు :**

కవులు–కవయిత్రుల కవి సమ్మేళన సందళ్ళ సంరంభం. కవుల వర్ణనలో వసంత రుతు శోభను వర్ణిస్తూ 'క్రొత్తగా జతకట్టిన కోకిలమ్మ పెంటికై నూత్న యౌవనోద్వేగ వేగి యగుచు, ముక్కున చిదుమని ఆమ్ర కిసలయమ్ము లేదు వసంత వనాంత వీధి' అంటూ మావి లే చిగుళ్ల మాధుర్యాన్ని ప్రస్తుతించారు. బమ్మెర పోతనదీ అదే దారి– 'బాలరసాల సాల నవపల్లవ కోమల కావ్య కన్యక'గా తన భాగవతాన్ని భావన చేశాడు. ఎండలకు తట్టుకోలేనప్పుడల్లా వేసవిని తిట్టుకుంటాం గాని, గ్రీష్మం అంటే 'ఆమ్ర ఫలముల నందించు అమృత రుతువు' అన్నది రసజ్ఞుల భావన. మామిడి పళ్లు, మల్లెపూలు చాలు– వేసవిని ఇష్టపడేలా చేయడానికి! చూతం, ఆమ్రఫలం, రసాలం– పేరేదైతేనేం, మామిడిపండు రుచి రాజస మాధుర్యం. కనుకనే దాన్ని 'ఫలరాజం'గా పిలుస్తారు. ఫలం అనే మాటకు కాయ, పండు అని రెండు అర్థాలున్నాయి. కొన్ని కాయలే బాగుంటాయి, మరికొన్ని పళ్లుగా బాగుంటాయి. కాయగాను, పండుగానూ మామిడిది రాచఠీవి. 'పచ్చిదైన గాని పక్వమొందిన గాని చూతఫలము చూడ జాతి ఘనము' అని లోకంలో ప్రసిద్ధి. అంతేకాదు, మరో ప్రత్యేకతా ఉంది. 'మహిని రాజఫలము మాకంద ఫలమేను– తీపి, పులుపు దాని తీరు చూడ' అన్నారొక అవధాని.వసంతకోయిల శ్రావ్యంగా కూయాలన్నా, ఆమ్ర కిసలయమే (లేత చిగురు) దానికి అనువైన ఆదరువు.

**చల్లగ, మెల్లగ వీచే, శీతల సమీరాలకు దర్పణం.**
**మధుర, మకరంద, రసపాన, మధుపమ్ములకు**
**లలిత, లాస్య, మయూర, విలాస గతులకు, నిదర్శనం.**
**సరస కోమల, కిసలయ విన్యాసాలకు**
**కోకిల కాకలీ, కుహుకుహు రవాలకు, ప్రదర్శనం.**
**అంబర చుంబి, కదంబ హరిత వనాలకు, సచేతనం**
**కోకిల కూజితాలు, మల్లెల పరిమళాలు......**
**పంచాంగ శ్రణాలు, కవి సమ్మేళనాలు**
**ఉగాది పండుగ సంబరాలు**

ఈ భువిలో జనియించిన సర్వులకు, సకలమానవాళికి "ప్లవనామ ఉగాదివత్సరం "ఫలవంతం" కావాలి.

సర్వేజనాః సుఖినో భవంతు.

## ఆశను కొలిచే ఉగాది

ఈ తొలి రోజుకు

గాలి, మబ్బు
నీరు,చెట్టు
పుట్టా, పిట్టా
కలిసి వచ్చి ఇచ్చే తెలుగు అందం
"ఉగాది".

పూత, చిగురు
పిందె, పండు
కూత, తీపి
కలిపి కూర్చి తేర్చే పచ్చని రుచి
"ఉగాది".

నిన్న, మొన్నటి
భయాలు వదిలి
నేడు, రేపటి
జయాలకు నడిచే
ఆశను కొలిచే మెలిగే అందం
"ఉగాది".

పసుపు, కుంకుమలతో
తోరణపాకు, తమలపాకుల
సమక్షంలో
ఆరురుచులలో బతుకును
సమీక్ష చేసే సందడి పండుగ
"ఉగాది".

తీయని తీపిని
కారపు కరచాలనను
వద్దనలేని వగరును
జివ్వనలాగే పులుపును
ఇష్టపడలేని చేదును
ఊరించే ఉప్పుని
ఒక చోట చేర్చిన కొత్త రుచి
"ఉగాది".

లఃతెలుగు గడ్డపై
తెలుగు వెలుగులో
తెలుగుదనం
తీయగా పలికే తేనియా స్వాగత గీతిక
"ఉగాది".



-చందలూరి నారాయణరావు
9704437247

## ఉగాది అంటే... ఒక ఉషోదయమే

ఉగాది అంటే... తెలుగులోగిళ్ళకు తొలి పర్వదినమే
నక్షత్ర కాలగమనమే వసంత ఋతువు ఆగమనమే
మన తెలుగుభాషకు కమ్మని కవితలతో కనకాభిషేకమే
మన తెలుగుతల్లికి పసందైన పద్యాలతో పట్టాభిషేకమే
ఉగాది అంటే...శుభకార్యాలకు ఒక శుభ ముహూర్తమే.

ఉగాది అంటే...ఊరించే షడ్రుచుల పచ్చడే...కోయిలల
రాగాలే..మామిడాకులే..మంగళతోరణాలే.ఇళ్ళంతా సందడే...
చిరునవ్వుల చిందులే...పసందైన విందులే
మదినిండా ఉల్లాసమే...ఉత్సాహమే...ఊరంతా ఉత్సవమే
ఉగాది అంటే...ప్రకృతిలో ఓ చైతన్యమే ఓ పచ్చదనమే

ఉగాది అంటే...పంచాంగం శ్రవణమే...
ముందరి బ్రతుకంతా సుందర నందనవనమో
చిందరవందరో గందరగోళమో గాఢాంధకారమో
అర్థం కాకున్నా బంగారు భవిష్యత్తుపై భారీఅంచనాలే
ఉగాది అంటే,ఆశలకు రెక్కలు తొడిగే పండితుల ప్రవచనాలే

ఉగాది అంటే...కవిసమ్మేళనాలే...
కవుల కలాల కలల పండుగే సాహితీసందడే
కవుల కలయికే ప్రేమపూర్వక పలకరింపులే
కవుల కమ్మని కవితాగానమే పండితుల ప్రసంగాలే
సన్మానాలే...సత్కారాలే... అంబరాన్నంటే సంబరాలే
ఉగాది అంటే...మరిచిపోలేని మరపురాని మధురజ్ఞాపకాలే.

ఉగాది అంటే...ఒక ఆశాకిరణమే
ఆశలపందిరిని అల్లుకోవడమే...కమ్మనికలలు కనడమే
భవిష్యత్తు ఒక అక్షయపాత్రన్న కొండంత ఆశతో
ఆత్మస్థైర్యంతో సవాళ్ళను ఎదుర్కోవడమే
సమస్యలతో సతమతమైపోక సమరం సాగించడమే
ముందున్నది ముళ్ళబాటకాదని...మరుమల్లెల తోటని
ఆశేశ్వాసగా...సాహసంతో ముందుకు సాగిపోవడమే
(అందరికీ ప్లవనామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలతో)



-పోలయ్య కవి కూకట్లపల్లి
9110784502

## యుగాది

వనదేవతల సన్నిధిలో
చిగురాకుటూయలలో
కోయిల సంగీత దర్శకత్వంలో
నవ వసంతం నాట్యమాడుతోంది.
కాలానికి సుఖమంటే
బహుశా వసంతమేనేమో
మరి మనలో..?
నేడు మారుతున్న యుగంలో
ఉగాదికి చేసే పిండివంటలే
పిజ్జా బర్గర్లయ్యాయి
త్రాగే ద్రవపదార్థాలే
బీర్లు విస్కీలయ్యాయి
ఉగాదే జనవరి ఒకటయ్యింది
ఆహార కాలుష్యతాండవంలో
షడ్రుచులు
సమాధయ్యాయి
ఋతు మార్పుగా
వచ్చే ఉగాది
వాత, కఫ,పిత్త
దోష సంహారి
బెల్లం ఆనందానికి
ఉప్పు ఉత్సాహానికి
వేపచేదు అనుభవాలకు
చింత వ్యవహారాలకు
మామిడి క్రొత్త సవాళ్లకు
మిరప సహనానికి నిలుస్తుండగా
అమృతాన్ని వదిలి
పరపదార్థాలకు బానిసలయ్యాం
కొత్త చిగురు చేరినా
ఇంట నలుసు చేరినా
గుండె అలసట చెందినా
సంబరానందారంభం
గంభీర్య సమాపనం
అందరికి కావాల్సిన జీవన వేదం
జీవన కారుణ్యానికి ఇదే పర్వదినం

-ఎం.సాయి కుమార్ రెడ్డి
6301535477

## ప్లవనామ వాసంతి

ఎన్ని వన్నెలద్దుకుందో ప్లవ ఉగాది
రాలిన పూరెక్కల వాసనలను అత్తరులుగా పూసుకొని...

నవ వసంతచిగుర్లతో ముస్తాబు చేసుకొని కొత్తపెళ్ళి కూతురులా
బిడియంగా హంసగమనలా అడుగిడుతోంది...

కరోనాగాలితో కఠినవిషం ఎగజిమ్మి కాటిలో
కలుపుకున్న ఆత్మీయుల ఎడబాటుతో...

కటికచీకటి కమ్మిన లోగిల్లలో మరపు అనే లేపనాన్ని అది
ఊరడించ మందస్మితయై బిక్కుబిక్కుమంటూ
అడుగిడుతోంది మరాళగమనయై...

ఎన్ని వేదనల రోదనలు పిడుగురాళ్లై
ఆకాశాన అడ్డుతగులుతున్నయో...

ఎందరి ఆక్రోశాల ఆవిరులు ఉరుముల తీగలతో
కాళ్ళకు బంధనాలు వేస్తున్నాయో....

ఎన్ని మూగచూపులు ఆవేదనల మెరుపులై
ప్లవ దారిలో అగ్గిరవ్వలు కురిపిస్తున్నాయో....

అన్నింటినీ దాటుకుంటూ కాలం తోడుగా
నిబ్బరాన్నీయ కృపారసాన్ని చిలకరిస్తూ ఏతెంచె నవ పరిమళాల
వత్సరి ప్లవనామ వాసంతి...

షడ్రుచుల సంగమ రూపమై పచ్చని తోరణాల సాక్షిగా ప్రతి గలుమకు
ప్రేమపరాగాలు వెదజల్ల అడుగిడె అనురాగమూర్తి యై..



-వకుళ వాసు
9989198334

## ఉగాది....ఆటవెలది పద్యములు

కాలచక్రము తెలుపు కమనీయ పబ్బము
తెలుగు వత్సరమ్ము తీరునుండు
చెట్లు చక్క గాను చిగురులు వేయగ
భువిన యాకుపచ్చ పూత వొప్పు..!

కలవు జీవితమున కష్టసుఖంబులు
అనియు తెలుపు మనకు యవని యందు
తెలుగు వారి కంత వెలుగు యుగాదియె
చైత్ర పాడ్య మొచ్చె సంబురముగ ..!

మురియు గుమ్మమునకు ముచ్చటై తోరము
మదిని హాయి గొల్పు మంచి దినము
తెలుగువారి ఘనత తెలుపు పర్వమిదియె
వన్నె తెచ్చెగాద వసుధలోన..!

పచ్చనైన చెట్లు పరవశము గొలుప
చక్కనైన రుచుల చైత్ర మిదియె
కొత్త కాంతి తోడ కొలుచుమీ దినమున
దీవెనలను యిచ్చు దేవ గణము..!

తీపి పులుపు ఉప్పు తిక్త కషాయము
కలవు యారు రుచులు కమ్మ గాను
కష్టసుఖము తెలుపు కలబోత పచ్చడి
చేయు సేవనమ్ము చింత లేక ..!



-సునీత బండారు
9440671530

## ఉగాది పచ్చడి.

ప్రొద్దున్నే కుహుకుహూ రవాలతో కోకిల నిద్ర లేపింది.
మాది పల్లెటూరు, చుట్టుభవంతి ఇల్లు
రోజూ ప్రొద్దున్నే పక్షులు కిలకిల రవాలతో నిద్రలేపుతాయి.
ఈ రోజు పక్షుల కిలకిల రవాలతో మిలితమై కోకిలగానం నిద్రలేపింది
దిగంతాలలో దివ్య తేజోవిరాజిత మూర్తిగా అవతరించింది ప్లవ
వినీలాకాశంలో లీనమై పోయింది శార్వరి.
ఉగాది పచ్చడికి కావలసిన సరుకులు తేవాలి.
ముఖం కడుక్కొని టీత్రాగి ఒక సంచి చేతబట్టుకొని నడుస్తున్నాను
అంతలో మామిడిచెట్టు పిలిచి దోరదోరకాయలను అందించింది
మళ్ళీ పిలిచినట్లైంది తిరిగి చూశాను, ఆకులుకూడ తీసుకెళ్ళమంది
అలాగే కొన్ని ఆకులు తీసుకుని థాంక్స్ చెప్పాను
అలా నడ్చుకుంటూ వెళుతుండగా వేపచెట్టు పిలిచింది.
నమస్కరించాను.తను కృతజ్ఞతగా వంగింది .
పూతకోసుకొనివెళ్ళేముందు మళ్ళీ పిలిస్తే తిరిగిచూశాను
నాల్గు కొమ్మలు తెంపుకో పచ్చడికుండకు తోరణాలకు కావాలిగదా అనగానే
అలాగే తీసుకొని థాంక్స్ చెప్పాను.
మరికొద్ది దూరం వెళ్ళగా చింతచెట్టు పిలిచింది
ఈరోజు ఉగాదికదా నా అవసరంలేదా నాల్గు కాయలు తీసుకో అంది అలాగేతీసుకొన్నాను
దారిలో బెల్లంగిర్కులో నాస్నేహితుడు కనిపించి పిలిచాడు
ఈరోజు ఉగాదిగదా పచ్చడి తాగించవా అన్నాడు .ఆపలకరింపులో ఎంత ప్రేమో!.
అదేపనిలో ఉన్నాను తాగిపిస్తానంటూ సంచి చూపించి తెచ్చిన సరుకులు చూపించాను
అంతలో బెల్లం బాగుంటుంది కొత్తబెల్లం అంటూ ఒక రోజు(ముద్ద)ఇచ్చాడు.
ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే మన మనుషులకన్నా వృక్షాలేనయం .నిస్వార్థ జీవులు
ఆప్యాయతలు పంచుతాయి హాయినిస్తాయి.
ఇంతటి ఉదారత్వం మనిషుల్లో ఉండదెందుకో అంతా స్వార్థం.
ఇంటికివెళ్ళిశుచిగా స్నానముచేసి క్రొత్తపంచె కట్టుకొని పచ్చడిచేశాను
అందులో ఉప్పు కారం ఇంట్లోవే.
షడ్గుణాలను హరించే షడ్రుచుల పచ్చడి అమృత తుల్యం.



-ఎలగందుల లింబాద్రి
7659834393

## ఉగాది కొత్త పాట

పల్లవి..ఎం
పాడవమ్మ పాడవమ్మ కోయిలా
కొత్త పాట పాడవమ్మ కోయిలా..2
చరణం..
మధుమాసం వచ్చెననీ
మావి చిగురు తింటూనే
గొంతునంత సవిరించీ
కుహు కుహు మనుకుంటూ రాగాలూ తీసేవు
రాగమంత నింపేవు ॥పా॥
చరణం....
తెలుగువారి తొలి పండుగ
వచ్చుననీ ఆనందం
కరోనా ఉధృతితో మదిలోన కలవరము
కొత్త రాగ మెత్తవే
ధైర్యాన్ని నింపవే.. ॥పా॥
చరణం...
ఉగాది పండుగకు
ఊరంతా సంబురాలు
చేసుకుందమంటే మనసేమో భారమాయె
శుభ్రంగా వుండమనీ
మాస్కులసలు వదలద్దని
ఉత్సాహం నింపవే...
కొత్త పాట పాడవే.. ॥పా॥



-డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383

## 'ప్లవ'లో ఖతం కావాలె కరోనా

ఆద్యంతమే లేని..
అనంత అఖంఢ..
కాల మహాప్రవాహంలో
'నిన్న' తెరమరుగై..
'నేడు' ఉదయించి..
నేటి అస్తమయానికే..
'రేపు' ఎదురు చూసె !

అవిభాజ్య కాల విభజనతో..
మా'నవ' యుగారంభాలు
'ప్రభవ' పుట్టుక నుంచి
అ'క్షయ' నాశనం వరకు..
ఆరు దశాబ్దాల యుగాల..
తెలుగు కాల చక్రంలో..
ముప్పది ఐదవ వత్సరమేగా..
ప్రమోదాలను ప్రవహింపజేసే 'ప్లవ'
తోడ్కొని రావాలె సమృద్ధి ఫలాలు !

'శార్వరి'లో కరోనా కమ్మిన..
కారుమబ్బులు తొలగి..
'ప్లవ'లో ఆరోగ్యాలు విరబూసి..

పుట్టెడు నవ్వుల పువ్వులతో..
ఆనందపు అంచులకు చేరేందుకు..
'శుభకృత్'లోకి శోభాయమానంగా..
'నవ్య'త వైపుకు నవ అడులేద్దాం
ప్రకృతి మాతను పరవశింప చేద్దాం !

ఋతుచక్ర భ్రమణంలో..
శిశిర నిరాశ, నిస్పృహల్లో..
మోడులైన తరువులన్నీ..
హృదయ ఆశల వసంతాలై..
పచ్చని వెచ్చని జీవన కాంక్షలు..
చిగురించి, వికసించి..
ప్రకృతి పూతోటలా 'ప్లవ'..
ఆనంద గుచ్ఛాలు తేవాలె !

రేపటి శతకోటి తీరుతెన్నులే
పంచాంగ శ్రవణ బోధనలు
కోయిలమ్మ అక్షర పలుకులే
కవి సమ్మేళన విందులు
ఆశనిరాశలకే ప్రతీకలేగా
షడ్రుచుల పసందైన పచ్చళ్లు..
వి'ప్లవ' సఫల మార్పులకే..
పునాది కావాలి 'ప్లవ' ఉగాది !



-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ప్లవకు స్వాగతం

ప్రసవ సౌరభాలతో
ప్రకృతి పరవసించిన వేళ–

వసంతం అందమైన సుమగంధంతో
ఆనందంగా తరించిపోతున్న వేళ–

చైత్రం చిద్విలాసంతో
మురిసి మెఱిసి పోతున్న వేళ –

విరబూసిన వెన్నెల కన్నులు
మల్లెలతో సహవాసం చేసే వేళ–

కొమ్మల రెమ్మల నడుమనున్న
కోయిలమ్మ కమ్మని స్వరాలా
మీటుతున్న వేళ–

షడ్రుచుల సంపదలో ప్రకృతి
ఆయురారోగ్యాలు అందిస్తున్న వేళ–

ఋతువుల క్రతువులో
ఋతువున కొక రుచి మరిగిన
ప్రకృతికి ఉగాదికి స్వాగతం–

-చివుకుల వాసుదేవ మూర్తి
9849651444

## దివ్య ఉగాది

దివ్య వసంతాల ఉగాది వేళ
భవ్య ప్రభాతాల ప్లవ నామ లీల
ఆరు ఋతువుల
షడ్రుచుల మేళవింపు,
నాలుగు కాలాల శుభ సుఖాల సొంపు
గున్నమావి గుబుర్ల గాత్రమై
పలకరించాయి,
పరిమళాల కబుర్లు ఆత్రమై
పులకరించాయి .
స్వాగత తోరణాలు
సౌహార్ధానికి చెలిమిగా
రంగుల ముంగిళ్ళు ,
సౌభాగ్యానికి కలిమిగా
ఈయుగాది తెస్తుంది తీయందనాన్ని
ఈ పునాది ఇస్తుంది భవ బంధనాలని

నూతన వత్సరం నిత్యానందముతో
అనుభూతుల భావాల సంరంభంతో
పాడి పంట పచ్చదనాల మూట ,
నింపుతుంది సిరులను ప్రతిఇంటా,
గెలుపు గడపను
తడుముతుంది ప్రతి పూటా
ఈ ఉగాది ప్లవ ఆకారం ధరించింది
సుముఖిగా సాకారమై వరించింది
శతమానం భవతి అంటూ స్మరించింది



-సముద్రాల శ్రీదేవి,
9949837743

## వచ్చి పోయే ఉగాదిలా మిగలకమ్మా ??

ప్లవనామ సంవత్సరం వచ్చింది
సరదాల సందళ్ళు తెచ్చింది
ఇళ్ళు లోగిళ్ళు కళకళలాడగా
ఊరంతా ఉత్సాహం నింపేసింది.

మామిడి తోరణాలతో
కోకిలమ్మ సరాగాల తో
షడ్రుచుల పచ్చడి తో
పంచాంగ శ్రవణాలతో
కవి సమ్మేళనాలతో
జరుపుకుంటారు మెండుగా
తెలుగు వారి గుండెల నిండుగా

మనుషుల మధ్య
అంతరాలను అంతం చేయడానికి
విషపు జల్లుల విన్యాసాలను ఆపడానికి
మనసు పొరల్లోని మలినాలను
కుటిల కుతంత్రాలను కడిగెయ్యటానికి
మంచు తెరలను తొలగించే భానుడిలా
నవ కోణంతో
రావమ్మా!
ఆశల హరివిల్లును తేవమ్మా
మానవునిఅంతమేపంతంగా కదులుతున్న
కరోనా మహమ్మారిని ఖతం చేయడానికి
బడుగుల బతుకు చిత్రం మార్చడానికి

హాలికుల మోముల్లో
చిరుదివ్వెలు వెలిగించడానికి
నిరుద్యోగుల నిరాశ కొలను లో
కలువ కుసుమమై వికసించడానికి
సూర్య తేజమై రావమ్మా !
సమస్యల కొడవళ్ళను తెంచవమ్మా

మగువలపై
మూకదాడులను నిలపడానికి
సుదర్శన చక్రమై రావమ్మా
సర్వజనులకు సిరులు కురిపించే
లక్ష్మి దేవతై రావమ్మా
సబ్బండ వర్ణాల ఆశాకిరణమై
అందరి మెడలో
ఆభరణమై మెరువమ్మా !
వచ్చి పోయే ఉగాదిలా
మిగలకమ్మా
(ప్లవనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని )



-తాటిపాముల రమేష్
7981566031

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com